ప్రజాశక్తి
ఆదివారం 17 మార్చి 2024 8 పేజీలు

గుంటూరు పల్నాడు

# వైసిపి అభ్యర్థుల ఖరారు

## గుంటూరు లోక్‌సభకు కిలారి, పేటకు అనిల్,బాపట్లకు నందిగం

## అసెంబ్లీ అభ్యర్థులుగా 17మంది పేర్లు ప్రకటన

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

లోక్‌సభ, అసెంబ్లీ స్థానాల్లో వైసిపి నుంచి పోటీ చేసే అభ్యర్థుల జాబితాలను ఆపార్టీ అధినేత, సిఎం జగన్ శనివారం ప్రకటించారు. ఇప్పటి వరకు నియోజకవర్గం సమన్వయకర్తలు, పలువురు సిట్టింగ్ ఎమ్మెల్యేలకు పోటీ చేసే అవకాశాన్ని కల్పించారు. బాపట్ల నుంచి సిట్టింగ్ ఎంపి నందిగం సురేష్ తిరిగి వైసిపి తరుపున ఇదే లోక్‌సభ నుంచి పోటీ అవకాశం దక్కింది. నర్సరావు పేటకు నెల్లూరు ఎమ్మెల్యే పి.అనిల్ కుమార్ యాదవ్, గుంటూరు లోక్‌సభ స్థానానికి పొన్నూరు ఎమ్మెల్యే కిలారి రోశయ్యను ఎంపిక చేశారు. 2019లో నర్సరావుపేట నుంచి గెలిచిన సిట్టింగ్ ఎంపి లావు శ్రీకృష్ణదేవ రాయులు వైసిపికి రాజీనామా చేయడంతో లావు స్థానంలో అనిల్ కుమార్‌ను ఎంపిక చేశారు. అసెంబ్లీ అభ్యర్థుల్లో మేకతోటి సుచరిత (తాడికొండ), నూరిఫాతిమా (గుంటూరు తూర్పు), మురుగుడు లావణ్య (మంగళగిరి), విడదల రజనీ (గుంటూరు పశ్చిమ), బాలసాని కిరణ్ (పత్తిపాడు), అంబటి మురళీకృష్ణ ( పొన్నూరు), అన్నాబత్తుని శివకుమార్ (తెనాలి), గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి (నర్సరావుపేట), కావటి మనోహర్ నాయుడు(చిలకలూరిపేట), బొల్లా బ్రహ్మనాయుడు (వినుకొండ), కాసు మహేష్ రెడ్డి (గురజాల), పిన్నెల్లి రామకృష్ణారెడ్డి (మాచర్ల) అంబటి రాంబాబు( సత్తెనపల్లి), నంబూరు శంకరరావు (పెదకూరపాడు)లను ఎంపిక చేశారు. అలాగే బాపట్ల లోక్‌సభ పరిధిలో కోనరఘుపతి (బాపట్ల), వి.అశోక్ బాబు (వేమూరు), ఈవూరు గణేష్ (రేపల్లే)ను అభ్యర్థులుగా ప్రకటించారు. సిట్టింగ్ ఎమ్మెల్యేలలో కిలారి రోశయ్య పొన్నూరు నుంచి గుంటూరు లోక్‌సభకు, సుచరిత పత్తిపాడు నుంచి తాడికొండకు, విడదల రజని చిలకలూరిపేట నుంచి గుంటూరు పశ్చిమకు అవకాశం ఇచ్చారు. గుంటూరు మేయర్ కావటికి చిలకలూరిపేట కేటాయించడం విశేషం. మహ్మద్ ముస్తాఫా, ఆళ్ల రామకృష్ణారెడ్డికి పోటీ చేసే అవకాశం రాలేదు. తాడికొండ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి వైసిపి నుంచి బహిష్కరణ వేటుకు గురయ్యారు. పార్టీ ఫిరాయింపుల చట్టం కింద ఆమెపై స్పీకర్ అనర్హత వేటు వేశారు. ఆమె గత ఏడాది టిడిపిలో చేరారు. మంత్రి మేరుగ నాగార్జున ను వేమూరు నుంచి ప్రకాశం జిల్లా సంతనూతల పాడుకు మార్చారు. ముస్తాఫా స్థానంలో ఆయన కుమార్తె నూరిఫాతిమాకు తూర్పు నుంచి అవకాశం ఇచ్చారు. తొలిసారిగా ఎమ్మెల్యే లుగా పోటీ చేస్తున్న వారిలో పత్తిపాడు, మంగళగిరి, చిలకలూరిపేట, గుంటూరు తూర్పు, పొన్నూరు, రేపల్లే, వేమూరు అభ్యర్థులు ఉన్నారు. మొత్తంగా ముగ్గురు సిట్టింగ్ ఎమ్మెల్యేలు పోటీకి దూరంగా ఉండగా ఇద్దరు సిట్టింగ్ ఎమ్మెల్యేలు రోశయ్య, అనిల్‌కుమార్ లోక్‌సభ ఎన్నికల్లో తొలి సారిగా పోటీ చేయనున్నారు. వైసిపిలో చేరిన మాజీ మంత్రి రావెల కిషోర్ బాబుకు పోటీ చేసే అవకాశం దక్కలేదు. నియోజకవర్గాల సమన్వయకర్తలుగా పనిచేసిన కత్తెర సురేష్, గంజి చిరంజీవి, మల్లెల రాజేష్ నాయుడును మధ్యలోనే అర్ధాంతరంగా తప్పించారు. మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్‌కు కూడా ఎక్కడా అవకాశం కల్పించలేదు.

# మోగిన ఎన్నికల నగారా

- మే 13న జిల్లాలో పోలింగ్
- జూన్ 4న ఓట్ల లెక్కింపు
- ప్రవర్తనా నియామవళి అమలుకు సిద్ధం
- నేతల చిత్రపటాలు, హోర్డింగ్‌లు తొలగింపు
- విగ్రహాలకు మూడునెలలు పాటు ముసుగులు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలకు నగరా మ్రోగింది. మే 13న ఉమ్మడి జిల్లాలోని 17 అసెంబ్లీ, మూడు లోక్‌సభ స్థానాలకు పోలింగ్ జరగనుంది. ఎన్నికల షెడ్యూలు విడుదల చేయడంతో శనివారం సాయంత్రం 4 గంటల నుంచి జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చింది. జిల్లాలో నిస్పక్షపాతంగా సార్వత్రిక ఎన్నికల ప్రవర్తన నియమావళిని అమలు జరిగేలా అధికారులు పకడ్బందిగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి,పల్నాడు కలెక్టర్ శివశంకర్ ఆదేశించారు.

లోక్ సభ, శాసనసభ స్థానాలకు ఏప్రిల్ 18న ఎన్నికల నోటిఫికేషన్ జారీ కానుంది. ఏప్రిల్ 25 నామినేషన్ల స్వీకరణకు తుది గడువు కాగా, ఏప్రిల్ 26న నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. ఏప్రిల్ 29న నామినేషన్ల ఉపసంహరణకు తుది గడువుగా నిర్ణయించారు. మే 13వ తేదిన ఎన్నికలు జరుగుతాయని, జూన్ 4వ తేది ఓట్లు లెక్కింపు జరగనుంది. షెడ్యూల్ ప్రకటించి నప్పటి నుంచి ఓట్లు లెక్కింపు జరిగే జూన్ 4వ తేదిన ఫలితాలు ప్రకటించే వరకు ఎన్నికల ప్రవర్త నియమావళి అమల్లో ఉంటుందని అధికారులు ప్రకటించారు. ఎన్నికల ప్రవర్తనా నియామళి అమలులోకి రావడంతో ప్రభుత్వ భవనాలు, కార్యాలయాల్లో ప్రధాన మంత్రి, ముఖ్యమంత్రి సహా మంత్రుల ఫోటోలు ఉండరాదని, ఫోటోలతో కూడిన

నేతల విగ్రహాలకు ముసుగులు వేస్తున్న జిఎంసి సిబ్బంది

2లో

## నేడు 'ప్రజాగళం' సభ

వార్త మెయిన్‌లో

## అమెరికాలో గుంటూరు విద్యార్థి హత్య

స్వగ్రామం బుర్రిపాలెంలో అంత్యక్రియలు పూర్తి

వార్త మెయిన్‌లో

మాట్లాడుతున్న వి శ్రీనివాసరావు

# ధరలు నియంత్రణలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

5లో

సిపిఎం జిల్లా విస్తృత సమావేశంలో వి శ్రీనివాసరావు




ఆదరణ కూడిక

మా తండ్రి గారైన కీ॥శే॥ సాతులూరి పెద్దరాజారావు గారు
ది.07-03-2024 గురువారంనాడు ప్రభువు మహిమలో ప్రవేశించినారు.
ది.17-03-2024 ఆదివారం ఉదయం 11 గం.లకు
చిలకలూరిపేట-తూర్పుమాలపల్లెలోని చంద్రమౌళి పార్కునందు
" ఆదరణ కూడిక " జరుగును. కావున తెలియజేయడమైనది.
భార్య : సాతులూరి సుశీల
కుమారులు - కోడళ్ళు
సాతులూరి ప్రకాష్-గుంటి అచ్చమ్మ
సాతులూరి వీరబాబు - రత్నమౌనిక
సాతులూరి రత్నరాజు- స్మైలీ,
కుమార్తె - అల్లుడు : మద్దు బిన్ని కుమారి - మద్దు సూర్య ప్రకాష్,
మనవళ్లు : సాతులూరి సందీప్, సాతులూరి సుహాన్, మద్దు ఇశ్రాయేలు (నాని),
మనవరాళ్లు : సాతులూరి సౌజన్య, మొద్దు ఇష్ప, మొద్దు స్వప్న,
మరియు కుటుంబ సభ్యులు

కీ॥శే॥ కామ్రేడ్ సాతులూరి పెద్దరాజారావు గారు
జననం : 1947 మరణం : 2024



శ్రద్ధాంజలి

జననం : 01-06-1946
మరణం : 05-03-2024

కీ॥శే॥ శ్రీ ఘంటా జగన్నాధరావు గారు
ఉపాధ్యక్షుడు, శ్రీ చిలకలూరిపేట విద్యాసంఘం

మీ మంచితనం మాకు ఆదర్శం... మీ జీవనశైలి మాకు మార్గదర్శకం...
మీ ఆప్యాయత మాకు స్ఫూర్తిదాయకం... మీ మాటలు మాకు చిరస్మరణీయం...
శ్రీ చిలకలూరిపేట విద్యాసంఘం ఉపాధ్యక్షుడిగా పనిచేస్తూ మా నుండి దూరమైన
శ్రీ ఘంటా జగన్నాధరావు గారికి అశృతాంజలి ఘటిస్తూ...
శ్రీ చిలకలూరిపేట విద్యాసంఘం - చిలకలూరిపేట

R.V.S.C.V.S. High School
S.K.K.S.C.V.S. జూనియర్ కళాశాల
D.R.N.S.C.V.S. కళాశాల
R.V.S.C.V.S. English Medium School

తేళ్ళ సుబ్బారావు, అధ్యక్షులు
మైలవరపు శివానందకుమార్, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్
బేతంచర్ల రామకోటేశ్వరరావు, జాయింట్ సెక్రటరీ
బచ్చు రామలింగేశ్వరరావు, ట్రెజరర్

కాకతీయ అన్నసత్ర సంఘం కార్యవర్గ సభ్యులకు మా వ్యక్తిగత పిలుపుగా భావించి ది.17-3-2024 ఆదివారం గ్రాండ్ వెంకటేష్, ఎన్ఆర్‌టి సెంటర్, చిలకలూరిపేటలో జరిగే మా నాన్న గారి పెద్దకర్మ కు రావల్సిందిగా కోరుతున్నాము. ఇట్లు.. కుమారులు, కీ॥శే॥ ఘంటా జగన్నాధరావు గారి కుటుంబ సభ్యులు

# బార్ అసోసియేషన్ ఎన్నికలకు ముగిసిన నామినేషన్లు

ప్రజాశక్తి-గుంటూరు లీగల్

గుంటూరు బార్ అసోసియేషన్ అధ్యక్ష పదవికి రెండు నామిషన్లు దాఖలు అయ్యాయి. ఈనెల 28న జరుగునున్న గుంటూరు బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నికలకు శనివారంతో నామి నేషన్ల స్వీకరణ గడువు ముగిసింది. అధ్యక్ష పదవికి యంగలశెట్టి శివ సూర్య నారాయణ (బబ్లూ ), కాసు వెంకటరెడ్డి నామినేషన్లు వేశారు. ఉపాధ్యక్ష పదవికి ఏపీ లాలి, మాలే దేవరాజు, చింతా రామకోటిరెడ్డి, బి.వి.గౌరీశంకర్, ప్రధాన కార్యదర్శి పదవికి గురజాల అనూరాధ, లక్కీ సుబ్బయ్య , యారసాని అజయ్ కుమార్, మోదుకూరి శ్రీనివాసరావు, సం యుక్త కార్యదర్శి పదవికి ఇల్లూరి విజయ్ వర్మ, కట్ట నరసింహం నామినేషన్లు వేశారు.అలాగే క్రీడలు, సాంస్కతిక కార్యదర్శి పదవికి సయ్యాద్ ఇస్మాయిల్, పూదోట రాజేష్ లింగం, గండికోట శేషగిరిరావు, కోశాధికారి పదవికి కాలే దేవదాసు, మేడికొండు మల్లిఖార్జునరావు, గ్రంథాలయ కార్యదర్శి పదవికి పల్లే నరసింహరావు, బొప్పా శ్రీనివాసరావు, లేడీ రిప్రజెంటేటివ్ పదవికి కూనిశెట్టి ప్రమీల, నాలుగు సీనియర్ ఎగ్జిక్యూటివ్ పదవులకు గాను పసుమర్తి అంకమ్మరావు, కొమ్మినేని చంద్రశేఖర్, కొమ్మా రమేష్, ఎస్ బి ఏ ఝాన్సీ, లేడీ ఎగ్జిక్యూటివ్ పదవికి పులి ప్రత్యూష, మూడు జూనియర్ ఎగ్జిక్యూటివ్ పద వులకు బర్మా రాజశేఖర్, ఆలూరి ప్రశాంతి, షేక్ రిహాన బేగం (రిహాన), రాయపూడి శ్రీనివాస రావు (గుండు శ్రీను), షేక్ మస్తాన్ వలీ, తోట నాగ సాయిరాం మోర్ల వెంకటకృష్ణ నామి నేషన్లు వేశారు. నామినేషన్ల ఉపసంహరణ అనంతరం ఈనెల 19న సాయంత్రం ఐదు గంటలకు పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితా ప్రకటించనున్నారు. ఈనెల 28న ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4.30 గంటల వరకూ పోలింగ్, ఆ వెంటనే ఓట్ల లెక్కింపు జరిపి, రాత్రికల్లా ఫలితాలు వెల్లడిస్తామని బార్ అసోసియేషన్ ప్రస్తుత అధ్యక్షుడు, ఎన్నికల అధికారి కెవికె.సురేష్ తెలిపారు.

నామినేషన్ దాఖలు చేస్తున్న శివసూర్యనారాయణ

## నారా లోకేష్ క్రీడా ప్రాంగణం ప్రారంభం

**ప్రజాశక్తి దుగ్గిరాల :** యువకులను ఉత్సాహపరిచి క్రీడలలో రాణించేటట్లు నారా లోకేష్ ప్రోత్సహిస్తారని టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగ కార్యదర్శి గూడూరు వెంకటరావు అన్నారు. మండల కేంద్రం దుగ్గిరాలలో నారా లోకేష్ సహకారంతో ఏర్పాటు చేసిన నారా లోకేష్ క్రీడా ప్రాంగణాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువకులు మంచి శిక్షణ పొంది అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని కోరారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు కేసునేని శ్రీనిత గ్రామ పార్టీ అధ్యక్షులు కాక బాబు గద్దె శ్రీనివాస్ చుండూరు ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తా

ప్రజాశక్తి పొన్నూరు రూరల్

నియోజకవర్గ అభివృద్ధిలో ప్రజలు భాగస్వామ్యులు కావాలని పొన్నూరు వైసిపి అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి అంబటి మురళీకృష్ణ కోరారు. పొన్నూరు వైసిపి కార్యాలయంలో విస్తృత సమావేశంలో పొన్నూరు అసెంబ్లీ అభ్యర్థి అంబటి మురళీకృష్ణ ప్రసంగించారు. తన అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసిన సీఎం జగన్మోహన్‌రెడ్డికి ఆయన ప్రత్యేక కతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం వలంటీర్లకు అంబటి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎంఏ మహమ్మద్, రుద్రపాటి ఆదిశేషు, షేక్ నాజర్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - మేడికొండూరు

మేడికొండూరు మండలంలోని అన్ని గ్రామాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనున్నట్లు మండల విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ నాగరాజు కుమార్ తెలిపారు. నూతన 33 కె. వి లైన్ ఏర్పాటు, లైన్ మార్గాలలో చెట్లు తొలగించటానికి లైన్ క్లియర్ తీసుకున్నామని తెలిపారు. కావున మేడికొండురు మండల పరిధిలోని అన్ని గ్రామాలకు ఉదయం 8 నుండి, మధ్యాహ్నం 1 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

## దీక్ష విరమించిన స్వర్ణకారులు

**సమస్య పరిష్కారానికి స్పందించిన ప్రభుత్వం**

**ప్రజాశక్తి మంగళగిరి :**స్వర్ణకార వృత్తిదారులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ సంఘ అధ్యక్షులు పారేపల్లి మహేష్ ఆధ్వర్యంలో షరాఫ్ బజార్‌లో గత ఆరు రోజులుగా రిలే నిరాహార దీక్షలు జరుగుతున్నాయి. ప్రభుత్వం స్పందించి ఈనెల 13వ తేదీన కార్పొరేషన్ ఏర్పాటుకు హామీ ఇస్తూ జీవోను విడుదల చేసింది. ఈ జీవో కాపీలను శనివారం సాయంత్రం ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి మురుగుడు లావణ్య, మాజీ ఎమ్మెల్యే కాండ్రు కమల దీక్ష చేస్తున్న నాయకులకు అందజేశారు. నిమ్మరసం ఇచ్చి దీక్ష విర మింప చేశారు.

## బాల్య వివాహాల అనర్థాలపై అవగాహన

**ప్రజాశక్తి ప్రత్తిపాడు :**ప్రత్తిపాడు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యలయం వద్ద శనివారం బాల్య వివాహాలు, వాటి వలన అనర్దలు పై అవగాహన కార్యక్రమం సిడిపిఒ సుజాత దేవి అద్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్యా అతిథిగా స్టేట్ కొ ఆర్డి నేటర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు బాలాల చట్టలు, బాల్య వివాహాలు నిర్మూలన చట్టలు గురించి గ్రామల్లో తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో ఏసిడిపిఒ సిహెచ్ విజయ నిర్మాల, సూపర్ వైజర్లు ఎంవి రత్నం, వి అరుణ తదితరులు పాల్గొన్నారు.

## ఆగిన మైకులు

**ప్రజాశక్తి-తాడేపల్లి :**తాడేపల్లి ప్రధాన వీధుల్లో అధికార, ప్రతిపక్ష పార్టీలు తమ అభ్యర్థుల గెలుపు కోసం గత నాలుగు రోజుల నుంచి ప్రచార రథాలను ఏర్పాటు చేశారు. డిజె సౌండ్స్‌తో హోరెత్తించారు. పదో తరగతి పరీక్షలు దగ్గర పడటంతో మైకుల సౌండ్ పట్ల కొంత మంది అసంతృప్తి, అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో శనివారం మధ్యాహ్నం నుంచి ఒక్కసారిగా మైకులు రణగొణ ధ్వని నిలిచిపోయింది. ఏప్రిల్ 15 లోపు రాష్ట్రంలో పార్లమెంట్‌కు, అసెంబ్లీకి ఎన్నికలు జరుగుతాయని భావించారు. ఆ మేరకు పార్టీలు ప్రచార పర్వంలోకి దూసుకుపోయాయి. ఎలక్షన్ కమిషన్ ప్రకటించిన షెడ్యూల్‌లో రాష్ట్రంలో మే 13న పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయని ప్రకటన వెలువడింది. దీంతో 45 రోజుల పాటు మైకులు, కార్యకర్తల ఖర్చు భరించడానికి ప్రధాన రాజకీయ పార్టీలు ఆలోచనలో పడ్డాయి. ఈ ఖర్చంతా ఎన్నికల కమిషన్ లెక్కించి తమ ఖాతాలో వేస్తుందని భయపడిపోయారు. తక్షణమే మంగళగిరి నియోజకవర్గంలో జరుగుతున్న ప్రచారాన్ని నిలుపుదల చేశారు. పదో తరగతి విద్యార్థులకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మాత్రం ఊరట కలిగించారు.

విద్యార్థులకు డ్రెస్ అందజేస్తున్న వీరిశెట్టి శ్రీనివాసరావు

## జడ్పీ హైస్కూల్ విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్ అందజేత

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

ఎం టి ఎం సీ పరిధిలోని చిర్రావూరు గ్రామం జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులకు 15 మందికి, స్పోర్ట్స్ డ్రెస్ ను టిడిపి గ్రామ అధ్యక్షులు వీరిశెట్టి శ్రీనివాసరావు శనివారం జిల్లా పరిషత్ హై స్కూల్ కు వెళ్లి విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ పాఠశాల ఉపాధ్యాయులు క్రీడాకారులకు స్పోర్ట్స్ డ్రెస్ కావాలని అడగడంతో తన సొంత నిధులతో 15 మంది విద్యార్థులకు డ్రెస్ అందజేసినట్లు తెలిపారు. క్రీడాకారులకు ఎటువంటి అవసరం వచ్చిన అన్ని విధాల తాను ఆదుకుంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చిర్రావూరు గ్రామ తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.


నూతన సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయిస్తున్న ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే

## వీరభద్రస్వామి ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లి పట్టణంలోని వీరభద్రస్వామి దేవస్థానం (శివాలయం) ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం శనివారం నిర్వహించారు. ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవస్థానం ఆస్తులను కాపాడాల్సిన బాధ్యత ధర్మకర్తల మండలిపై ఉందని చెప్పారు. ప్రజల మనోభావాలను కించపరచకుండా దేవాలయానికి వచ్చే యాత్రికులు సౌకర్యాలు కల్పించాలని కోరారు. దేవస్థానం చైర్మన్‌గా కందుల వెంకయ్య, మరో ఆరుగురు సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి తాడేపల్లి పట్టణ అధ్యక్షులు బి.వేణుగోపాలసోమిరెడ్డి, ఇ.డేవిడ్‌రాజు, ఎం.వెంకటరామిరెడ్డి, కళ్లం రాజశేఖరరెడ్డి, యు.కల్యాణ్, ప్రకాష్, టి.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## నెలల వ్యవధిలోనే ఇద్దరు సిఐలు బదిలీ

ప్రజాశక్తి-తాడేపల్లి

ఎనిమిది నెలల వ్యవధిలోనే తాడేపల్లి పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తున్న ఇద్దరు సిఐలు బదిలీ అయ్యారు. ఈ విషయం పట్టణంలో చర్చనీయాంశమైంది. దీనికి రాజకీయమే కారణమంటున్నారు స్థానికులు. పట్టుమని కుదురుకుని పని చేయకుండానే సిఐలు బదిలీ చేయడం పట్ల వచ్చే ఎన్నికల్లో లబ్ది పొందాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం ఆ శాఖ ఉన్నతాధికారులతో ఈ బదిలీల ప్రక్రియ చేపట్టినట్లు తెలుస్తుంది. గతంలో సిఐలుగా పని చేసిన మల్లికార్జునరావు, మధుసూదనరావు ఇద్దరూ కలిసి సంవత్సరం కూడా తాడేపల్లిలో పని చేయకపోవడం గమనార్హం. నాలుగు నెలలుగా ఒకరు చొప్పున ఇద్దరు సిఐలను ఇక్కడ నుంచి బదిలీ చేశారు. నూతన సిఐగా కల్యాణ్‌రాజు శనివారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఆయన గుంటూరు, తెనాలి, మాచర్ల, నెల్లూరుల్లో సిఐగా విధులు నిర్వర్తించారు. ఎన్నికల కోడ్‌నేపథ్యంలో తాడేపల్లి సిఐగా కల్యాణ్‌రాజ్ రావడం చర్చనీయాంశమైంది.

## మంగళగిరి వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా లావణ్య

ప్రజాశక్తి మంగళగిరి

రానున్న శాసన సభ ఎన్నికలలో వైస్సార్సీపీ నుండి మంగళగిరి ఎమ్మెల్యే అభ్యర్థిగా మురుగుడు లావణ్య పోటీచేయనున్నట్లు అధికారికంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సమక్షంలో ధర్మాన ప్రసాదరావు ప్రకటించారు. శనివారం అధికారికంగా ప్రకటించారు.

గ్రామస్తులతో మాట్లాడుతున్న సిఐ సుధాకర్

## ఎన్నికల నేపథ్యంలో 'పల్లెనిద్ర '

ప్రజాశక్తి-తెనాలిరూరల్

జిల్లా ఎస్పీ ఆదేశాలు అనుసారం టూ టౌన్ పోలీసులు పల్లెనిద్ర కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. స్థానిక ఐతానగర్ ఎర్రబడి వద్ద నిర్వహించిన కార్యక్రమంలో సాయిధలాలతో కవాతు నిర్వహించి గ్రామస్థులకు ఎన్నికల్లో పాటించాల్సిన విధానాలను టు టౌన్ సిఐ సుధాకర్ వివరించారు. ఎన్నిక్షల కమిషన్ జారీచేసిన నిబంధనలను ప్రతిఒక్కరి పౌరుడూ ఆచరించాలని వివరించారు. ఆర్థిక లావాదేవీల నిమిత్తం రూ 50 వేలకు మించి తమతో తీసుకు వెళ్లరాదని సూచించారు. వద్ధులు తమ ఓటు హక్కును ఇంటివద్దే వినియోగించుకునే ఏర్పాట్లను ప్రభుత్వం చేస్తుందని తెలిపారు. పల్లె నిద్రలో భాగంగా ప్రతి గ్రామంలో సాయుధ దళాలతో ప్రత్యేక కవాతు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రైటర్ దాసు, హెడ్ కానిస్టేబుల్ బాషా తదితరులు పాల్గొన్నారు

## మ్రోగిన ఎన్నికల నగారా

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వ ప్రకటనలు, అన్ని రకాల వాల్ రైటింగులు, పోస్టర్లు, కటౌట్లు, హోర్డింగులు, బ్యానర్లు, జెండాలు వంటి వన్నీ తొలగించేలా అధికారులు చర్యలు చేపట్టారు. బహిరంగ ప్రదేశాలు,బస్ స్టాండ్ లు,రైల్వే స్టేషన్లు,రైల్వే,రోడ్డు వంతెనలు, ప్రభుత్వ, ప్రైవేటు వాహనాలు, విద్యుత్ స్తంభాలు, మున్సిపల్ సమావేశ ప్రదేశాల్లోని రాజకీయ పరమైన అడ్వర్టైజ్మెంట్లు,వాల్ రైటింగులు, పోస్టర్లు, కటౌట్లు వంటివన్నీటినీ వెంటనే తొల గించేందుకు స్థానిక సంస్థల అధికారులు శనివారం సాయంత్రం నుంచి రంగ ప్రవేశం చేశారు. ప్రభుత్వ పరంగా ప్రారం భోత్సవాలు, శంకుస్థాపనలను నిలిపి వేశారు. మంత్రులు, ప్రజా ప్రతినిధుల పర్యటనలో అధికారులు పాల్గొనకూడదని ఆదేశాలు వచ్చాయి. ప్రజా ప్రతినిధులకు, మంత్రులకు ప్రభుత్వ గెస్ట్ హౌస్ లను కేటాయించవద్దని కూడా ఆదేశాలు అందాయి. ఎన్నికల విధులతో సంబంధం ఉన్న అధికారులు,సిబ్బందిని బదిలీ చేయకుండా నిషేధం విధించారు. ఎన్నికల కమిషన్ అనుమతి లేకుండా ఇకమీదట ఎవరి బదిలీ జరగదు. నిధులు ఉన్నా నూతన ప్రాజెక్టులు,పథకాల మంజూరు, శంఖుస్థాపనలు పూర్తిగా నిలిపివేశారు. వర్క్ఆర్డర్ ఉన్న క్షేత్ర స్థాయిలో పనులు మొదలు కాని పనులు చేపట్టకూడదని తెలిపారు. ఆరోగ్య సురక్ష క్యాంపులు రాజకీయ నాయకులు చిత్ర పటాలు లేకుండా యధావిధిగా కొనసాగించవచ్చన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమవళి అమలు చేసేందుకు నియమించిన బందాలు వెంటనే రంగంలోకి దిగాయి. నిబంధనల ఉల్లంఘనపై రోజు వారి నివేదికలను జిల్లా ఎన్నికల అధికారులకు సమర్పించాలని నిర్ధేశించారు.

సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి

## మున్సిపల్ అధికారులతో సమీక్ష

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

స్థానిక మున్సిపల్ మున్సిపల్ అతిథిగృహంలో శనివారం మున్సిపల్ కమిషనర్ సి రవి చంద్రారెడ్డి పురపాలక సంఘంలోని అన్ని శాఖల అధికారులు, కార్యదర్శిలతో సమీక్ష సమావేశం నిర్వ హించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల నియమావళి అమల్లో ఉన్న నేప థ్యంలో పురపాలక సంఘం తరపున తీసు కోవాల్సిన జాగ్రత్తలు, బాధతతల గురించి చర్చించారు. పురపాలక సంఘం అధికారులు, సిబ్బంది నిర్వర్తిం చాల్సిన విధులపై సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీర్ కనకారావు, మున్సిపల్ డిప్యూటీ ఇంజనీర్ వి. శ్రీనివాసరావు, టౌన్ ప్లానింగ్ ఆఫీ సర్ నరసింహారావు, మున్సిపల్ మేనేజర్, శానిటేషన్ ఇన్స్పెక్టర్ రామకోటయ్య పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

వేగంగా వెళుతున్న సిమెంట్ ట్యాంకర్ లారీ అదుపు తప్పి డివైడర్ ను ఢీకొని బోల్తా పడిన సంఘటన రొంపిచర్ల మండలం పరిధిలో అద్దంకి-నార్కెట్ పల్లి జాతీయ రహదారి మార్గంలో విప్పర్ల గ్రామంలో శనివారం జరిగింది. ఈ ప్రమాదంలో లారీ క్రింద పడి ఒక వ్యక్తి మృతి చెందారు.ఒంగోలు నుండి హైదరాబాద్ వైపు వెళ్తున్న టిఎస్ 29టిబి 6879 నెం. గల సిమెంట్ ట్యాంకర్ వేగం అదుపు తప్పి వెళుతున్న లారీ మండలంలో విప్పర్ల గ్రామం వద్ద రోడ్డు దాటుతుండగా అదుపు తప్పి డివైడర్ ను ఢీకొని బోల్తా పడింది. ఈ సంఘటనలో రోడ్డు దాటుతున్న రొంపిచర్ల మండలం గోగులపాడు చెందిన ఫాస్టర్ ఉయ్యాల అద్దయ్య (40) పాస్టర్ పై లారీ పడి అక్కడి కక్కడే మృతి చెందారు. విప్పర్ల గ్రామంలో చర్చి నిర్మాణం నిమిత్తం స్థలం కొనుగోలు చేసి అక్కడే కుటుంబంతో సహా నివాసముంటున్నారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. సంఘటన జరిగిన వెంటనే లారీ డ్రైవర్ పరారు అయ్యారు. అనంతరం క్రేన్ సహాయంతో సిమెంట్ ట్యాంకర్ లారీ పైకి లేపి దాని క్రింద ఉన్న అద్దయ్య మృతదేహాన్ని బయటకు తీసి పోస్ట్ మార్టం నిమిత్తము నరసరావుపేట ఏరియా వైద్యశాలకు తరలించారు. మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ కె.పి.రవీంద్ర తెలిపారు.

భారీ వాహనం కింద ఉన్న మృతదేహం

## పెదకూరపాడులో టెన్షన్ వాతావరణం

ప్రజాశక్తి -బెల్లంకొండ

పెదకూరపాడు నియోజకవర్గంలో టిడిపి - వైసిపి మధ్య వార్ తార స్థాయికి చేరుకుంది. గత రాత్రి అనంత వరం, దొడ్లేరు గ్రామాల్లో పెదకూరపాడు టిడిపి అభ్యర్థి భాష్యం ప్రవీణ్‌కు చెందిన ఫ్లెక్సీలను గుర్తుతెలియని వ్యక్తులు చించేశారు.అయితే, ఉదయం తొమ్మిది గంటల సమయంలో అమరావతి మండలం ధరణికోటలో వైసిపి కార్యాలయానికి కొందరు వ్యక్తులు నిప్పు పెట్టారు. ఈ వ్యవహారంపై వైసిపికి చెందిన బండ్లమూడి పూర్ణచంద్రరావు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో టిడిపికి చెందిన ఇద్దరు అను మానితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నాలుగు రోజుల క్రితమే వైసిపి ఆఫీస్‌ను ఎమ్మెల్యే నంబూరు శంకరరావు, ఎంపి అభ్యర్థి అనిల్ కుమార్ యాదవ్ ప్రారం భించారు. అయితే ఇలాంటి ఘటనలు చోటు చేసుకోవడంతో ఈ నియోజకవర్గంలో టెన్షన్ వాతావరణం నెలకొంది.

## మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

ప్రజాశక్తి-నాదెండ్ల

నాదెండ్ల మండలం సాతులూరు గ్రామానికి చెందిన ఉప్పుటూరి నాగేశ్వరరావు శనివారం మృతి చెందారు వారి ఇంటికి వెళ్లి నివాళులు అర్పించిన, నరసరావుపేట టిడిపి ఇంచార్జ్ డాక్టర్ చదలవాడ అరవిందబాబు, నాదెండ్ల మండల అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ,వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుడి కుటుం బానికి ప్రత్తిపాటి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ.5,000 అందజేశారు.

## పొట్టి శ్రీరాములుకు ఘన నివాళి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లా పోలీసులు కార్యాలయంలో శనివారం అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వై రవిశంకర్ రెడ్డి పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఎస్పీ మాట్లా డుతూ ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆమ రణ నిరాహార దీక్ష చేసి ఆత్మార్పణ చేసిన మహోన్నత వ్యక్తి పొట్టి శ్రీరాములు అని కొనియాడారు.

నివాళులర్పిస్తున్న ఎస్పీ వై.రవిశంకర్ రెడ్డి

### రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో..

ప్రజాశక్తి-సత్తెనపల్లి

సత్తెనపల్లి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సత్తెనపల్లి నాగార్జున నగర్ లోని హెయిరిస్ పాఠశాల విద్యార్థులు పట్టణంలో ర్యాలీ నిర్వ హించారు పట్టణంలోని గాంధీ బొమ్మ సెం టర్‌లో ఉన్న పొట్టి శ్రీరా ములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మానవహారం నిర్వహించారు. విద్యార్థులు దేశభక్తి గేయాలను ఆలపించారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులకు పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్ర అవ తరణ కోసం, భాషా ప్రయోక్త రాష్ట్రాల ఏర్పాటు కోసం ఆయన చేసిన త్యాగాలపై డిబేట్ నిర్వహించారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు మాతంగి సాంబశివరావు, హెయిరీస్ పాఠశాల ఉపాధ్యాయులు జి.శ్రీనివాసరావు, కె.శివారెడ్డి,బి.వెంకటేశ్వర్లు, షంషుద్దిన్, విజయ కుమారి, మేరీ, జానకిదేవి, జ్యోతిర్మాయి, శ్రీదేవి, ఆశయ, ,రోటరీ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# పోటీకి సిద్ధమైన పల్నాడు వైసిపి అభ్యర్థులు

- ఎంపీ అభ్యర్థిగా అనిల్ కుమార్ యాదవ్
- మాచర్ల నుంచి 5వ సారి బరిలో దిగుతున్న పిన్నెల్లి
- మూడోసారి ఎమ్మెల్యే అభ్యర్థిగా గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి
- మూడోసారి వైసిపి అభ్య ర్థులుగా నామినేషన్ వేయ నున్న మాజీ మంత్రి అంబటి, బొల్లా

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికార వైసిపి, 2024 బి సార్వత్రిక ఎన్నికల అభ్యర్థుల వివరాలను శనివారం విడుదల చేసింది. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇడుపులపాయలోని వైయస్సార్ ఘాట్ వద్ద శనివారం ప్రత్యేక ప్రార్థన చేసిన అనంతరం రానున్న ఎన్నికలకు సంబంధించి తమ పార్టీ అభ్యర్థుల పేర్లను విడుదల చేశారు. 175 అసెంబ్లీ, 25 పార్లమెంటు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించి సార్వత్రిక ఎన్నికలకు సిద్ధంగా ఉన్నామని ప్రతిపక్ష పార్టీలకు సందేశం పంపింది. త్వరలోనే ఎన్నికల ప్రచారానికి అభ్య ర్థులు సిద్ధమవుతున్నారు. అభ్యర్థులను ముందే ప్రకటించడంతో ప్రచారం కూడా ఉధతంగా ఉంటుందని వైసిపి శ్రేణులు చెబుతున్నారు.

పల్నాడు జిల్లాలోని ఏడు అసెంబ్లీ, ఒక పార్లమెంటు నియోజకవర్గాల అభ్యర్థులను ప్రకటించింది. పార్లమెంటు అభ్యర్థిగా డాక్టర్ పి. అనిల్ కుమార్ యాదవ్ ను పేరును ప్రకటించింది. నరసరావుపేట అసెంబ్లీ అభ్యర్థిగా డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, వినుకొండ బొల్లా బ్రహ్మనాయుడు, సత్తెనపల్లి అంబటి రాంబాబు, గురజాల కాసు మహేష్ రెడ్డి, మాచర్ల పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, పెదకూరపాడు నంబూరి శంక ర్రావు, చిలకలూరిపేట కావటి మనోహర్ నాయుడు పేర్లను ప్రకటించింది.

### ఐదోసారి అభ్యర్థిగా పిన్నెల్లి

వైసిపి మాచర్ల అభ్యర్థిగా పిన్నెల్లి రామకృష్ణారెడ్డి తిరిగి బరిలో దిగుతున్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశీస్సులతో 2009 లో ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలుపొందారు. ఆ తరువాత 2012 లో జరిగిన ఉప ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిగా పిన్నెల్లి గెలిచారు. 2014, 2019 లలో కూడా ఆయన వైసిపి అభ్యర్థిగా గెలిచారు. ప్రస్తుతం ఆయన వైసిపి తరుపున నాలుగోసారి, ఎమ్మెల్యే అభ్య ర్థిగా ఐదోసారి అయిన బలిలో దిగుతున్నారు.

### మూడోసారి సిద్ధమైన ఎమ్మెల్యే గోపిరెడ్డి

రానున్న ఎన్నికల్లో నరసరావుపేట వైసిపి అభ్యర్థిగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పేరును పార్టీ అధిష్టానం ప్రకటించింది. వైసిపి ఆవిర్భావం నుండి తొలినాళ్లలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి వైసిపికి అండగా నిలిచారు. ఈ క్రమంలో పార్టీ అధిష్టానం ఆయనను 2014 వైసిపి అభ్యర్థిగా నిలబెట్టింది. ఆ ఎన్నికలలో తన ప్రత్యర్థి నలబోతు వెంకట్రావు (బిజెపి) పై 16 వేల మెజార్టీతో గెలుపొందారు. ఆ తరువాత 2019లో టిడిపి అభ్యర్థి డాక్టర్ చదరవాడ అరవింద బాబు పై 32 వేల మెజార్టీతో గెలిచి నరసరావుపేటలో చరిత్ర సృష్టించారు. ఈ క్రమంలో ఆయన ముచ్చటగా మూడోసారి వైసీపీ అభ్యర్థిగా నిలబడునున్నారు. మూడోసారి కూడా వైసిపి తరపున గెలిచి హ్యాట్రిక్ కొడతానని శ్రీనివాసరెడ్డి అంటున్నారు.

### మూడోసారి బరిలో నిలిచిన అంబటి, బొల్లా

సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న రాష్ట్ర మంత్రి అంబటి రాంబాబు సత్తెనపల్లి నియోజకవర్గ నుంచి వైసీపీ అభ్యర్థిగా తిరిగి పార్టీ అధిష్టానం ప్రకటించింది. సత్తెనపల్లి నియోజకవర్గం నుంచి ఆయన 2014, 2019 పోటీ చేశారు. 2014లో ఆయన రాష్ట్ర మాజీ మంత్రి కోడెల శివప్రసాదరావుపై ఓడిపోగా 2019లో ఆయన పైనే సుమారు 20 వేల మెజార్టితో అంబటి రాంబాబు గెలుపొందారు. ఇప్పుడు తిరిగి సత్తెనపల్లి నుంచి మూడోసారి వైసిపి అభ్యర్థిగా నిలబడుతున్నారు. అదేవిధంగా బొల్లా బ్రహ్మనాయుడు 2009లో ప్రజారాజ్యం పార్టీలో వినుకొండ అభ్యర్థిగా పోటీ చేసి ఘోర పరాజయం పాలయ్యారు. 2014 లో పెదకూరం పాడు నియోజకవర్గంలో నుంచి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. ఆ తరువాత 2019లో వినుకొండ అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందారు. ప్రస్తుతం పార్టీ అధిష్టానం ఆయనకు తిరిగి వినుకొండ సీటును ఖరారు చేసింది. దీంతో ఆయన వైసీపీ తరపున మూడు సార్లు అభ్యర్థిగా బరిలో నిలిచినట్టు అయింది.

### రెండోసారి...కాసు, నంబూరు

గురజాల నియోజకవర్గ వైసిపి అభ్యర్థిగా కాసు మహేష్ రెడ్డి పేరును పార్టీ అధిష్టానం ప్రకటించింది. 2019లో ఆయన గురజాల ఎమ్మెల్యేగా గెలుపొందారు. అప్పటి టిడిపి అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు పై 30 వేల మెజార్టీతో గెలుపొందారు. గురజాల నియోజకవర్గంలో ఆయన పలు అభివృద్ధి పనులు చేశారు. ఈ క్రమంలో పార్టీ అధిష్టానం ఆయనను తిరిగి గురజాల ఎమ్మెల్యే అభ్యర్థిగా ఖరారు చేసింది. పెదకూరపాడు నియోజకవర్గ నుంచి నంబూరు శంకరరావు రెండోసారి వైసిపి అభ్యర్థిగా ఖరారు అయ్యారు. 2019లో ఆయన టిడిపి అభ్యర్థి కొమ్మాలపాటి శ్రీధర్ పై భారీ మెజార్టీతో గెలుపొందారు. పార్టీ అధిష్టానం తిరిగి ఆయనను 2024 నుంచి కూడా పోటీ చేసే అవకాశాన్ని కల్పించింది. ఇక చిలకలూరి పేట నియోజకవర్గం నుంచి కావటి మనోహర్ నాయుడు పేరును ప్రకటించింది. మొదటిసారి ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలబడుతున్నారు.

**మహారాజశ్రీ పిడుగురాళ్ళ జూనియర్ సివిల్‌జడ్జి గారి కోర్టులో**

**ఇ.పి. నెం. 46/2023 ఇన్ ఓ.యస్. నెం. 96/2022**

బిట్వీన్ :

కొప్పురపు గురవయ్య .... వాది (DHR)

మరియు

కొనకండ్ల కాశీరామారావు తండ్రి : పూర్ణచంద్రరావు, ఆర్/ఓ, పిడుగురాళ్ళ టౌన్ మండలం, పల్నాడుజిల్లా - 522413. ... ప్రతివాది (JDR)

పై దావాలోని ప్రతివాది (JDR) కోర్టు ద్వారాను మరియు రిజిష్టరు పోస్టు ద్వారాను పలుమార్లు ఇ.పి. నోటీసులు పంపిననూ ప్రతివాది తీసుకొనక కాలయాపన చేయుచున్నాడు. మరియు ప్రతివాది (JDR) గత కొంతకాలంగా ఇక్కడ ఉండటం లేదని రిపోర్టు వచ్చినందున పై కోర్టువారు ఈ పేపరు ప్రకటన ద్వారా ఇ.పి. నోటీసులు అందజేయవలసినదిగా ఆర్డరు వేసినారు. కావున ది. 3-4-2024న ఉదయం 10-30 గం.లకు పై కోర్టుకు మీరుగానీ, మీ అడ్వకేటు కానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల సదరు దావాను మీ పరోక్షమున తీర్మానించబడును.

ఇట్లు
పెండేల చంద్రకళ
అడ్వకేట్, పిడుగురాళ్ళ
ఫోన్ : 94406 68769.

**IN THE JUNIOR CIVLL JUDGE, PIDUGURALLA**

**E.P. No. 47/2023 in O.S. No. 64/2021**

బిట్వీన్ :

కొలిశెట్టి నరేష్‌కుమార్ .... ప్లెయింటిఫ్ (DHR)

మరియు

కొనకండ్ల కాశీరామారావు ... డిఫెండెంట్ (JDR)

పై దావాలో JDR కి ఎన్నిసార్లు నోటీసులు పంపినను నోటీసులు తీసుకోకుండా కాలయాపన చేస్తున్నందున పై కోర్టువారు ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసులు తెలియజేయవలసినదిగా జారీ చేసినారు. కనుక 3-4-2024న ఉదయం 10-30 గం.లకు పై కోర్టుకు మీరుగానీ, మీ అడ్వకేటు కానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల సదరు దావాను మీ పరోక్షమున తీర్మానించబడును.

ఇట్లు
పెండేల చంద్రకళ
అడ్వకేట్, పిడుగురాళ్ళ
ఫోన్ : 94406 68769.

**మహారాజశ్రీ మంగళగిరి సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో**

**ఓ.యస్.నెం:76/2022**

బిట్వీన్ :

రామిశెట్టి నాగేశ్వరరావు. ...వాది

ఎదిరి

జల్లిపల్లి వెంకట లక్ష్మీ ప్రసన్న ...ప్రతివాది

టు,

జల్లిపల్లి వెంకట లక్ష్మీ ప్రసన్న, భర్త.వెంకట చలపతి, నివాస డోర్ నెం:12-541/6, హెచ్ నెం.3, సత్య గార్డెన్స్, సుందరయ్య నగర్, తాడేపల్లి(పోస్టు & మం) గుంటూరు జిల్లా.

పై నెంబర్ దావాలో వాది మీపై దావాను దాఖలు చేసినాడు. సదరు దావాలో ప్రతివాది అయిన మీకు ఎన్ని పర్యాయములు దావా సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేసినందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం పేపర్ ప్రకటన ద్వారా మీకు దావా సమన్లు గురించి తెలియజేయుటకు ది.22-03-2024 వ తేదికి వాయిదా వేసినారు. మీరు వాయిదా తేదీన ఉదయం గం. 10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని లేక ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనియెడల మీ పరోక్షమందు దావాను విచారించి తీర్మానించబడును ఇందు మూలంగా తెలియపరచడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది:22-03-2024

వుయ్యూరు బాపిరెడ్డి,
ఈమని అశోక్ రెడ్డి,
వాది తరపు న్యాయవాదులు,
మంగళగిరి, గుంటూరు జిల్లా.
సెల్: 92477 68630

# బిజెపి పొత్తుతో ప్రజలకు మళ్లీ మోసం

- ఈ కూటమికి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలి
- కౌలు రైతుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వై. రాధాకృష్ణ

ప్రజాశక్తి-చిలకలూరిపేట

దేశంలోని సంస్థలన్నింటిని నిర్వీర్యం చేస్తూ, ఎలక్ట్రోరల్ బాండ్ల పేరుతో రాజకీయ అవినీతి ద్వారాలు తెరిచిన బిజెపితో రాష్ట్రంలోని తెలుగుదేశం, జనసేన పార్టీలు పొత్తులతో ప్రజలను మరోసారి మోసం చేస్తున్నాయని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం అధ్యక్షులు వై.రాధాకృష్ణ విమర్శించారు. స్థానిక పండరీపురంలోని ఏలూరు సిద్దయ్య విజ్ఞాన భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో శనివారం ఆయన మాట్లాడారు. దేశంలో కార్మికుల యూనియన్ ఏర్పాటు చేసుకునే వీలు లేకుండా 44 లేబర్ చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా తీసుకురావడమే కాకుండా, ఉపాధి హామీ పథకాలను నీరుగార్చేలా తయారు చేసిన దుర్మార్గపు బిజెపి ప్రభుత్వమని, ఎన్డిఎ కూటమి ఆంధ్ర రాష్ట్ర ప్రజల హక్కులను కాల రాస్తుందని, రైతులకు, కార్మికులకు తగిన న్యాయం చేయడం లేదని విమర్శించారు. కార్పొరేట్ శక్తులకు అనుకూల చట్టాలను రూపొందిస్తున్న, మతోన్మాద చర్యలకు పాల్పడుతున్న బిజెపితో ఆయా పార్టీల పొత్తులు ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఇటువంటి బిజెపితో పొత్తులు పెట్టుకుని రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేస్తామని చెప్పడం ప్రజలను మోసం చేయడం కాదా అని టిడిపి, జనసేనలను ప్రశ్నించారు. ఎన్నికలకు ముందు ప్రజల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టడం, రాజ్యాంగ వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చిందని బిజెపి ప్రభుత్వంపై విమర్శలు చేశారు. అలాంటి బిజెపితో పొత్తుకు వెళ్లిన ఆ రెండు పార్టీల అధికార కాంక్ష అర్థమవుతోందని, ఆయా పార్టీలకు రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యం కాదనేది స్పష్టంగా తెలుస్తోందన్నారు. ఇలాంటి కూటమికి ప్రజలు తగిన బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందని రాధాకృష్ణ అన్నారు.

**ఇంకా ఏం చేయాలని వస్తున్నారు?**

రాష్ట్రానికి ప్రత్యేక తరగతి హోదా ఇవ్వకుండా, పోలవరం నిర్మాణానికి నిధులు మంజూరు చేయకుండా, విభజన హామీలు నెరవేర్చని మోదీ, ఇంకా ఏం చేయాలని రాష్ట్రానికి వస్తున్నారని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్య దర్శి, చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి ఎం.రాధాకృష్ణ ప్రశ్నించారు. చిలకలూరిపేటలో శనివార ఆయన విలేకరులతో మాట్లాడుతూ. చిలకలూరిపేట ప్రజల చిరకాల వాంఛ రైల్వేలైన్ మంజూరు చేయాలని, ఈ ప్రాంత రైతులకు, రైతు కూలీలకు, కార్మి కులకు మేలు చేయాలని కోరారు. గుంటూరు నుండి చిలకలూరిపేట మీదుగా ఒంగోలు వరకు,చీరాల పోర్టు నుండి చిలకలూరిపేట మీదుగా నడికుడి వరకు రైల్వేలైన్ మంజూరు చేయాలని అన్నారు. చిలకలూరిపేటను రైల్వే జంక్షన్ చేయడం ద్వారా చిలకలూరిపేట ప్రాంత అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ విషయమై చంద్రబాబునాయుడు,పవన్ కల్యాణ్‌లు ప్రధాన మంత్రిని ఒప్పించి, హామీ ఇప్పించాలని డిమాండ్ చేశారు. సిఎఎ, ఎన్ఆర్‌సి,ఎన్‌పిఆర్ లను రద్దు చేయడం ద్వారా ముస్లిం మైనారిటీలలో అభద్రతా భావాన్ని పోగొట్టాలని, మణిపూర్‌లో జరిగిన హింస కాండం వల్ల తీవ్రంగా నష్టపోయిన క్రైస్తవులకు క్షమా పణ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రధాని నుంచి సరైన హామీలను రాబట్టిన తర్వాతే మూడు పార్టీల కూటమి నైతికంగా ఓట్లు అడిగే హక్కు పొందాలన్నారు.

అండర్-14 ఎపి సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ జట్టుకి

## క్రోసూరు సెయింట్ ఆన్స్ విద్యార్థినులు ఎంపిక

ప్రజాశక్తి-క్రోసూరు

అనంతపురంలో ఆర్‌డిటి అనంత క్రీడా మైదానంలో శుక్రవారం జరిగిన రాష్ట్ర స్థాయి జట్టు ఎంపికలో ఆంధ్రప్రదేశ్‌లోని 13 జిల్లాల నుండి దాదాపు 200 మంది బాలబాలికలు పాల్గొన్నారు. వీరిలో నుండి క్రోసూరు సెయింట్ ఆన్స్ విద్యార్థినులు కె.తిరుమల, కె.దీవెనలు తమ ప్రతిభతో రాష్ట్ర జట్టుకి ఎంపిక కావడంపై పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ మేరీ రజిత హర్షం వ్యక్తం చేశారు. పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు మక్కెన వెంకట్రావు మాట్లాడుతూ జాతీయ జట్టులో కూడా విజయం సాధించి పాఠశాల పేరు నిలబెట్టాలని సూచించారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థినిలను ఉపాధ్యాయ బృందం అభినందించింది.

## 'తిరుమల ఇంజనీరింగ్'లో వర్క్‌షాప్

ప్రజాశక్తి - నరసరావుపేట

స్థానిక తిరుమల ఇంజనీరింగ్ కళాశాలలో తృతీయ సంవత్సర సిఎస్‌సి, ఈసీఈ,ఎఐఎంల్ విద్యార్థులకు మీన్స్ స్టాక్ టెక్నాలజీస్‌పై హైదరాబాద్ కోడ్ మంత్ర నిర్వహించిన వర్క్‌షాప్ వారం రోజులపాటు జరిగినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వైవి నారాయణ తెలిపారు.ఈ నెల 11న ప్రారంభించినట్లు పేర్కొన్నారు. విద్యార్థులు చదువుతోపాటు ప్రాక్టికల్ నాలెడ్జ్ పెంచుకుంటారో అలాంటి విద్యార్థులకు ఉద్యోగావకాశాలు ఎక్కువగా ఉంటాయని ప్రిన్సిపాల్ తెలిపారు. సిఎస్‌సి, ఎఐఎంఎల్ విభాగాధిపతి డాక్టర్ గోపాలకృష్ణ మాట్లాడుతూ వర్క్ షాప్ లో భాగంగా విద్యార్థులు వెబ్ అప్లికేషన్ డెవలప్‌మెట్ చేస్తారని తెలిపారు. డాక్టర్ అపర్ణ మాట్లాడుతూ విద్యార్థులు చదివిన ప్రతిదాన్ని ప్రాక్టికల్‌గా మార్చడానికి సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల సెక్రెటరీ , కరస్పాండెంట్ రావెల సత్యనారాయణ పాల్గొన్నారు.

## విద్యార్థినులకు పరీక్షా సామగ్రి పంపిణీ

ప్రజాశక్తి-వినుకొండ

స్థానిక 5వ వార్డులోని విద్యానగర్‌లో గల ప్రభుత్వ గిరిజన బాలికల వసతి గృహంలో పదో తరగతి విద్యార్థినిలకు శనివారం పరీక్షా సామగ్రిని ఆ వార్డు కౌన్సిలర్ పోలూరి అంజలీదేవి, మాజీ కౌన్సిలర్ పివి.సురేష్ అందజేశారు. సురేష్ బాబు మాట్లాడుతూ 18వ తేదీన జరగనున్న పదో తరగతి పరీక్షలను ఎటువంటి టెన్షన్ లేకుండా విద్యార్థులు రాయాలని సూచించారు. క్రమశిక్షణతో విద్యని అభ్యసించి విలువలతో కూడిన ప్రవర్తనతో ఉన్నత శిఖరాలకి ఎదగాలని చెప్పారు. కార్య క్రమంలో ప్రిన్సిపాల్ సరస్వతి పాల్గొన్నారు.

# బటన్ బ్యాటరీ మింగిన బాలుడు

- 'శకుంతల జనరల్, గ్యాస్ట్రో లివర్ కేర్' లో అరుదైన చికిత్స
- అన్ ప్రిపేర్డ్ కొలనోస్కోపీ ద్వారా వెలికితీత

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

స్థానిక శకుంతల జనరల్ మరియు గ్యాస్ట్రో లివర్ కేర్ హాస్పిటల్లో బటన్ బ్యాటరీ మింగిన బాలుడి కడుపులో నుంచి బ్యాటరీని విజయవంతంగా వైద్యులు బయటకు తీశారు. దొండపాడుకి చెందిన బండారు డేవిడ్ రాజు, ధనలక్ష్మి కుమారుడైన కౌశిక్ (4) చేతిలో ఆడుకుంటూ బటన్ బ్యాటరీని పొరబాటున మింగాడు. ఆ బ్యాటరీ బాలుని కడుపులోని చిన్న పేగు కూడలి వద్ద ఆగిపోయి, విపరీతంగా నొప్పి రావ డంతో శకుంతల జనరల్, గ్యాస్ట్రో లివర్ కేర్ హాస్పిటల్లో డాక్టర్ ఐలా శ్రీనివాస్ ని కలిశారు. వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం అన్ ప్రిపేర్డ్ కొలనోస్కోపీ ద్వారా బాలుని కడుపులో నుంచి బటన్ బ్యాటరీని విజయవంతంగా బయటకు తీశారు.

బాలుడి కడుపులో నుండి బయటకు తీసిన బటన్ బ్యాటరీ

ఈ సందర్భంగా డాక్టర్ అయినా శ్రీనివాస్ మాట్లా డుతూ గతంలో కూడా చిన్న పిల్లలు మింగిన పెన్సిల్ బ్యాటరీలు, నాణెములు, పిన్నీసులు, గొంతులో గుచ్చుకున్న చేపముళ్ళు, ఎముకలు మొదలగు వాటిని ఎండోస్కోపిక్ పద్ధతి ద్వారా అత్యాధునిక పరికరాలను ఉపయోగించి విజయవంతంగా చికిత్స అందించామన్నారు. తమ హాస్పిటల్ లో జనరల్ వైద్య సేవలతో పాటు గ్యాస్ట్రో లివర్ కేర్ వైద్య సేవలు సమర్థవంతంగా అందిస్తున్నామని పేర్కొన్నారు. పల్నాడు ప్రజలు తమ హాస్పిటల్ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ ఐలా శ్రీనివాస్ కోరారు.

చికిత్స అనంతరం బాలుడి కుటుంబ సభ్యులతో డాక్టర్ ఐలా శ్రీనివాస్

## పొట్టి శ్రీరాములుకు నివాళి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రొంపిచర్ల మండలంలో శనివారం అమరజీవి పొట్టి శ్రీరాములు 123వ జయంతి వేడుకలు జరిగాయి. స్థానిక బ్యాంక్ సెంటర్‌లో మండల ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ ఆలయం బయట ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి మండల ఆర్యవైశ్యసంఘం నాయకులు, గ్రామపెద్దలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భాషా సంయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు విశేష కృషి చేసిన పొట్టిశ్రీరాములకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ప్రజాశక్తి-మాచర్ల

పట్టణ వాసవీ క్లబ్ ఆఫ్ మాచర్ల చెన్నకేశవ, మహిళా సంఘం ఆధ్వర్యంలో పార్క్ సెంటర్‌లోని, శ్రీ కోదండరామాలయం ఆవరణలోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి, మండల కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అమరజీవి జీవిత చరిత్ర అందరికి ఆదర్శనీయమన్నారు. అనంతరం క్లబ్ రీజియన్ ఛైర్మన్ మేడం నాగేశ్వరరావు షాపు ముందర చలివేంద్రాన్ని ప్రారంభించారు.

## సత్తెనపల్లి నియోజకవర్గంలో మహిళా ఓటర్లే కీలకం

ప్రజాశక్తి- సత్తెనపల్లి రూరల్




సత్తెనపల్లి నియోజకవర్గంలో మహిళా ఓటర్లే కీలకం కానున్నారు. సత్తెనపల్లి అసెంబ్లీ నియోజకవర్గ లో పురుష ఓటర్ల కంటే 4,847మంది మహిళా ఓటర్లు అధి కంగా ఉన్నారు. నియోజక వర్గంలో 274 పోలింగ్ కేంద్రాల పరిధిలో మొత్తం 2,39,077మంది ఓటర్లు ఉండగా వీరిలో పురుషులు 1,17,108 , మహిళా ఓటర్లు 1,21,955, తర్డ్ జెండర్ 14 మంది ఓటర్లు ఉన్నారు. సత్తెనపల్లి మండలం లో 29,774మంది పురుష ఓటర్లు ఉండగా 31,126మహిళా ఓటర్ల ఒకరు థర్డ్ జెండర్ ఉన్నారు. సత్తెనపల్లి పట్ట ణంలో 22,852మంది పురుష ఓటర్లు 24,455మంది మహిళా ఓటర్లు 6గురు థర్డ్ జెండర్ ఓటర్లు ఉన్నారు. రాజుపాలెం మండలం లో20,551 మంది పురుషులు,21,449మంది మహిళా ఓటర్లు 4గురు థర్డ్ జెండర్ ఓటర్లు ఉన్నారు. నకరికల్లు మండలం లో 26598 మంది పురుష ఓటర్లు ఉండగా 26,825 మంది మహిళా ఓటర్లు థర్డ్ జెండర్ ఇద్దరు ఉన్నారు. ముప్పాళ్ళ మండలం లో 18,090మంది మహిళా ఓటర్లు ఉండగా పురుషులు 17,333 ఓటర్లు థర్డ్ జెండర్ ఒకరు ఉన్నారు.

## ఈపూరు ఎంఈఓ-1 జఫ్రూల్లా ఖాన్ నియామకం

ప్రజాశక్తి-ఈపూరు

ఈపూరు ఎంఈఓ-1 గా సయ్యద్ జఫ్రూల్లా ఖాన్ స్థానిక మండల వనరుల కేంద్రంలో శనివారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ఎంఈఓ గా పనిచేసిన కె.బాబు రెడ్డి వ్యక్తిగత సెలవు పై వెళ్లడంతో వినుకొండ ఎంఈఓ గా బాధ్యతలు నిర్వహిస్తున్న జఫ్రూల్లా ఖాన్ ఈపూరు ఎంఈఓ గా (ఎఫ్ఎసి) అధికారులు నియమించారు. ఈ సందర్భంగా జఫ్రూల్లా ఖాన్ ను, ఎంఈఓ 2 రామ తులసిని మండల యుటిఎఫ్ సంఘ ఉపాధ్యాయులు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు పి.జిలాని, మండల అధ్యక్షులు వి.నాగేశ్వరరావు,ప్రధాన కార్యదర్శి ఎ.వీరాంజనేయులు,డిఎస్ ప్రసాద్,రామారావు పాల్గొన్నారు.

ఏషియన్ వాస్కులర్ హాస్పిటల్, శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో

## నేడు ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట పట్టణంలో ఆదివారం ఏషియన్ వాస్క్యులర్ హాస్పిటల్ హైదరాబాద, శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత రక్త నాళాల వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు శ్రీ సత్య సాయి సేవా సమితి నరసరావుపేట కన్వీనర్ ఎ.హరినాథ్ బాబు, నరసరావుపేట రేమాండ్స్ షోరూమ్ అధినేత, సామాజిక కార్యకర్త కె.హనుమంతరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రామిరెడ్డిపేట లోని అన్నపూర్ణమ్మ హాస్పిటల్ వీధిలోని శ్రీ సత్య సాయి దివ్య మందిరంలో ఉచిత వైద్య శిబిరం ఉదయం పది గంటల నుండి మధ్యాహ్నం 3 వరకు రక్త నాళాల వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించనున్నట్లు పేర్కొ న్నారు. రక్తనాళాల వ్యాధులతో బాధపడుతున్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, వివరాలకు 9393931193లో సంప్రదించాలని వారు కోరారు.

# ధరలు నియంత్రణలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

## సిపిఎం జిల్లా విస్తృత సమావేశంలో వి.శ్రీనివాసరావు

ప్రజాశక్తి మంగళగిరి

ఈసారి జరిగే ఎన్నికలు భారతదేశ భవిష్యత్తును నిర్ణయించేవి అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు అన్నారు. సిపిఎం గుంటూరు జిల్లా విస్తృత సమావేశం శనివారం మంగళగిరి సిపిఎం కార్యాలయంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ ఎస్ చంగయ్య అధ్యక్షతన జరిగింది. సమావేశంలో శ్రీనివాసరావు తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ భారతదేశంలో లౌకిక వ్యవస్థకు ముప్పు వాటిల్లుతుందని అన్నారు. 2014 పార్లమెంటు ఎన్నికల్లో మోడీ అభివృద్ధి పేరుతో ఎన్నికలకు వచ్చారని, గెలిచిన తర్వాత అభివృద్ధి ఏమి చేయలేదని విమర్శించారు. నల్లధనాన్ని తీసుకువచ్చి మనిషికి రూ.15 లక్షలు వారి ఖాతాలో వేస్తామని చెప్పారని, 10 సంవత్సరాల అయినప్పటికీ ఒక రూపాయి కూడా వేయలేదని విమర్శించారు. స్విస్ బ్యాంకులో రూ. 25 లక్షల కోట్లు నల్లధనం ఉందని చెప్పడం జరిగిందని, దానిని తీసుకొచ్చి పేదల ఖాతాలో వేస్తానని చెప్పి వేయలేదని అన్నారు. నేడు స్విస్ బ్యాంక్ ఖాతాలో రూ.7500 కోట్లు మాత్రమే ఉన్నాయని తెలిపారు. మిగిలిన డబ్బులు అన్ని తెల్ల డబ్బుగా మార్చుకున్నారని, అందుకు అవకాశం మోడీ కల్పించారని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్లో 2014 నుండి 2019 వరకు పరిపాలన చేసిన చంద్రబాబు నాయుడు రాజధాని పేరుతో 33,000 ఎకరాలు భూమిని రైతుల దగ్గర తీసుకొని మోసం చేశారని విమర్శించారు. రాజధాని అభివృద్ధి చేయడం కన్నా స్పెక్యులేషన్ ద్వారా రైతులను బలి చేశారని విమర్శించారు. 2019 తర్వాత అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రైతులను ఇంకా దగా చేసిందని అన్నారు. నిత్యవసర వస్తువుల ధరలు రోజురోజుకు పెరుగుతున్నప్పటికీ నియంత్రిం చడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. 2019 అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో నారా చంద్రబాబు నాయుడు మోడీని ద్రోహి అని, టెర్రరిస్ట్ అని మాట్లాడాలని, నేడు ఎందుకు మళ్ళీ మోడీతో జతకట్టారని ప్రశ్నించారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా అవసరం లేదని, ప్యాకేజీ సరిపోతుందని చెప్పిన చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధిలో ఏమాత్రం ముందుకు పోలేదని విమర్శించారు. ఎన్నికల తర్వాత జైలుకు పోతానని భయంతో మోడీతో రాజీపడి లొంగుబాటు ధోరణితో బిజెపితో పొత్తు పెట్టుకున్నారన్నారు. మంగళగిరిలో లోకేష్ పోటీ చేస్తున్నప్పటికీ ఇక్కడ టిడిపి హయంలో ఏమి అభివృద్ధి చేశారని ప్రశ్నించారు. డబ్బు బలం తో గెలవాలని ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. వైయస్సార్ ప్రభుత్వం బిజెపిని ఒక్క మాట కూడా అనడం లేదన్నారు. రానున్న ఎన్నికల్లో వైసీపీ, టిడిపిలను ఓడించాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం నిధులు కోసం అని చెప్పి చెప్పే ఈ పార్టీలో పోరాటం చేస్తేనే నిధులు వస్తాయని కేరళ ప్రభుత్వం నిరూపించిందని అన్నారు. కోర్టుకెళ్లి నిధులు తెచ్చుకోవడం జరిగిందన్నారు. సిఏఏను చంద్రబాబు నాయుడు సమర్ధించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. మతాల పేరుతో

మాట్లాడుతున్న సిహెచ్ బాబురావు

ప్రజలను విభజించాలని బిజెపి, ఆర్ఎస్ఎస్ విధానాలకు టిడిపి వత్తాసు పలుకుతుందని విమర్శించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు మాట్లాడుతూ కోట్ల రూపాయల కుమ్మరించి రాష్ట్రంలో అధికారానికి రావడానికి వైసిపి, టిడిపి పార్టీలు చూస్తున్నాయని విమర్శించారు. బిజెపికి అండగా నిలుస్తున్న ఆ రెండు పార్టీలను ఓడించాలని పిలుపునిచ్చారు. ఇటీవల కాలంలో రాష్ట్రంలో కార్మిక వర్గ ఉద్యమాలు పెరిగాయని అన్నారు. ఆ ఉద్యమాల ద్వారా ఈ ప్రాంతంలో ప్రజల దగ్గరికి వెళ్లి బిజెపి విధానాలను, ప్రజలకు వివరించి కమ్యూనిస్టుల ప్రాతినిధ్యం చట్ట సభలలో ఉండే విధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి కృష్ణయ్య మాట్లాడుతూ ఫాసిస్ట్ బిజెపి విధానాలపై నికరంగా పోరాడేది కమ్యూనిస్టులు మాత్రమేనని అన్నారు. అధ్యక్ష పాలనకు బిజెపి పూనుకుంటుందని, మరలా బిజెపి గెలిస్తే దేశంలో ఇక ఎన్నికలు ఉండవన్నారు. ఆర్ఎస్ఎస్, బిజెపి పచ్చి అబద్ధాలు చెబుతున్నాయన్నారు. ప్రాంతీయ పార్టీల తప్పులను అడ్డం పెట్టుకొని బిజెపి బెదిరింపు దోరణలతో వ్యవహరిస్తుందని విమర్శించారు. ప్రజా పునాది ఉద్యమాలు కలిగిన మంగళగిరి నియోజక వర్గ ప్రాంతంలో కమ్యూనిస్టులు మరలా విజయం సాధించడానికి కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు మాట్లాడుతూ మంగళగిరి ప్రాంతంలో అనేక ప్రజా సమస్యలు ఉన్నాయని అవి పరిష్కారం అధికార వైసీపీని, ప్రతిపక్ష టీడీపీలను రానున్న ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు. సిఏఏను వైసిపి టిడిపిలు బలపరుస్తున్నాయని అన్నారు. క్షేత్రస్థాయిలో సిపిఎం కార్యకర్తలు కృషిచేసి సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం సూర్యారావు, సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై నేతాజీ, ఎం రవి, ఎన్ భావన్నారాయణ, ఈమని అప్పారావు, కె నళినీ కాంత్, సీనియర్ నాయకులు జొన్నా శివశంకర్, జెవి రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే ఫిర్యాదు చేయండి

**ప్రజాశక్తి-గుంటూరు:** ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చినందున ఎన్నికల అక్రమాలపై వెంటనే స్పందించాలని సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ ఏర్పాటు చేసిన టోల్ఫ్రీ నెంబర్ 18004250264కు, వాట్సాప్ నంబర్ 8790005577కు ఫిర్యాదు చేయాలని సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ సంయుక్త కార్యదర్శి వి.లక్ష్మణరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. రాజకీయ పార్టీల కోసం ప్రచారం చేసే ప్రభుత్వ ఉద్యోగులు, వాలంటీర్లపై కఠిన చర్యలు తీసుకునేటట్లు ఎన్నికల అధికారులు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు నిష్పాక్షికంగా వ్యవహరించాలని, దీనికి భిన్నంగా ఏదైనా రాజకీయ పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తే చట్టపరమైన క్రమశిక్షణా చర్యలు ఉంటాయన్నారు. దీనిని వాలంటీర్లకు కూడా వర్తింప చేయాలన్నారు. కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలకు అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందికి ఎన్నికల విధులు పరిమితంగా అప్పజెప్పాలన్నారు. చర్చిలు, దేవాలయాలు, మసీదులలో ఎన్నికల ప్రచారం జరపకూడదని, డబ్బులు, మద్యం లాంటి ప్రలోభాలతో ఓటర్లను ప్రభావితం చేయకూడదన్నారు.

## చలమయ్య కాలేజిలో ఉచిత కంటి వైద్యశిబిరం

**ప్రజాశక్తి-గుంటూరు :**స్థానిక సంగడిగుంటలోని గుంటూరు చలమయ్య డిగ్రీ కాలేజిలో ఎన్ఎస్ఎస్, శంకర కంటి ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో శనివారం ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని కళాశాల కార్యదర్శి కర్పూరపు రామకృష్ణప్రభు ప్రారంభించారు. కళాశాల అధ్యక్షులు పచ్చిపులుసు రాఘవరావు, శంకర కంటి ఆస్పత్రి వైద్యులు యం.వెంకటేశ్వర్లు, ఆర్గనైజర్ గంగాధర్, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామకృష్ణప్రభు మాట్లాడుతూ ప్రతి మనిషికి కళ్లు ఎంతో ముఖ్యమని, కావున కంటి వ్యాధులను నిర్లక్ష్యం చేయకుండా, సొంత వైద్యం కాక తప్పనిసరిగా వైద్యుడిని సంప్రదించాలన్నారు. హాస్పిటల్ వైద్యులు డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ శిబిరంలో దాదాపు 272 మంది ప్రజలు కంటి పరీక్షలు చేయించుకున్నారని, వీరిలో 37 మందికి అత్యవసరంగా సుక్లం ఆపరేషన్లు చేయాలని నిర్ణయిచంటం జరిగిందని, వారికి ఉచితంగా ఆపరేన్లు చేస్తామన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ యం.శ్రీనివాసరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎ.శ్రీధర్, శ్రీలక్ష్మి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

వైద్యపరీక్షలు చేస్తున్న వైద్యులు

## ఘనంగా పొట్టిశ్రీరాములు జయంతి

ప్రజాశక్తి-గుంటూరు

ఆశయ సాధనకు తన ప్రాణాన్ని తణప్రాయంగా అర్పించిన పొట్టి శ్రీరాములు అమరజీవిగా నిలిచిపోయారని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి అన్నారు. శనివారం పొట్టి శ్రీరాములు 123వ జయంతి సందర్భంగా స్థానిక మున్సిపల్ గెస్ట్హౌస్ ఎదురుగా ఉన్న ఆయన విగ్రహానికి కలెక్టర్ వేణుగోపాల్రెడ్డి, ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ మధు సూదన్రావు పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటిం చారు. అనంతరం కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ఆశయ సాధకుడన్నారు. తెలుగు ప్రజలకు ఒక ప్రత్యేక రాష్ట్రం కావాలని శాంతియుతంగా నిరాహారదీక్ష చేసి ప్రాణ త్యాగం చేశారన్నారు. ఆంధ్ర రాష్ట్రం ఏర్పడడానికి మూల పురుషుడైన అమరజీవి పొట్టి శ్రీరాములు నేటి యువతకు ఆదర్శప్రాయుడన్నారు.

గుంటూరులో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, జిల్లా కలెక్టర్ వేణుగోపాలరెడ్డి తదితరులు

**ప్రజాశక్తి-గుంటూరు :**తెలుగు వారందరికీ రాష్ట్ర ఏర్పాటు కోసం ప్రాణత్యాగం చేసిన పొట్టిశ్రీరాములు గొప్ప త్యాగపురుషుడు అని, సత్యాన్వేషి అని అవగాహన సభ్యులు పేర్కొన్నారు. పొట్టిశ్రీరాములు జయంతి సందర్భంగా అవగాహన కార్యాలయంలో శనివారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యావేత్త, విశ్లేషకులు ఎ.సింగరయ్య మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్రం ఏర్పాటుకు అమరణనిరాహార దీక్ష సాగించి, చివరికి ప్రాణత్యాగం చేసి అమరుడయ్యారని అన్నారు. కార్యక్రమంలో న్యాయవాది అవధానుల హరి మాట్లాడుతూ పొట్టిశ్రీరాములు కృషితో ఆంధ్రులకే కాకుండా తమిళ, కన్నడ, మరాఠీ, గుజరాతీలకు కూడా భాషాప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడ్డాయని చెప్పారు. కార్యక్రమంలో సిహెచ్.ప్రసాద్, సదాశివరావు, మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

**ప్రజాశక్తి మంగళగిరి :**పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా శనివారం మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ ప్రకాష్ రావు, అసిస్టెంట్ కమిషనర్ వి ఎం లక్ష్మీపతిరావు, కార్పొరేషన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మంగళగిరిలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివాళి



గుంటూరులో మాట్లాడుతున్న సింగరయ్య

నిరసన దీక్షలో శివరామ కృష్ణ ప్రసాద్, వేణుగోపాలరావు తదితరులు

## కొనసాగుతున్న న్యాయవాదుల రిలేదీక్షలు

ప్రజాశక్తి-తెనాలి

ల్యాండ్ టైట్లింగ్ యాక్టు రద్దు చేయాలని కోరుతూ జిల్లా ఫెడరేషన్ పిలుపు మేరకు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు స్థానిక కోర్టు భవనాల వెలుపల కొనసాగుతున్నాయి. నిరసన దీక్షలో శనివారం న్యాయవాదులు యన్నంశెట్టి శివరామకృష్ణ ప్రసాద్, సోలాశంకర్ పాల్గొనగా వారికి బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.వేణుగోపాలరావు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా శివరామ కృష్ణప్రసాద్ మాట్లాడుతూ ఈయాక్టు 27/23తో పెను ముప్పు పొంచి ఉందన్నారు. చట్టాన్ని లోతుగా పరిశీలిస్తే పేదలు భూములు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. తక్షణమే చట్టాన్ని రద్దుచేయాలని డిమాండ్ చేశారు. నిరసనలో సీనియర్ న్యావాది షేక్ కాలేషా, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

## 6వ రోజుకు పంచాయతి కార్మికుల దీక్షలు

ప్రజాశక్తి-ఫిరంగిపురం రూరల్

ఫిరంగిపురం గ్రామపంచాయతీ వర్కర్స్ కార్మికుల సమ్మె శనివారం 6వ రోజుకు చేరింది. పంచాయతీ కార్మికులకు రావలసిన తొమ్మిది నెలల బకాయి జీతాలను వెంటనే ఇవ్వాలని కోరుతూ గ్రామంలోని విజ్ఞానపురం, రసూల్ పేట, మెయిన్ రోడ్ ఏరియాలలో ప్రదర్శన నిర్వహించి సమ్మెను కొనసాగించారు ఈ సందర్భంగా శ్రావణ్ కుమార్ పంచాయతీ కార్మికుల సమ్మెలో పాల్గొని వారికి సంఘీభావం తెలియజేశారు. కార్యక్రమంలో చందోలు రామారావు, పుల్లయ్య మీరావలి, అను క్, ఇబ్రహీం, ఏసమ్మ, సునీత, ప్రభుదాస్, వెంకటేశ్వరమ్మ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సింగరయ్య

## 16వ రోజుకు పసుపు రైతుల దీక్షలు

**ప్రజాశక్తి దుగ్గిరాల :**స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజి పసుపు బా ధితుల రిలే నిరాహార దీక్షలు శనివారం 16 రోజులకు చేరాయి. ఎన్నికల కోడ్ రావడంతో దీక్షలు నేటితో విరమిం చినట్లు పసుపు రైతు బాధితుల కమిటీ కోఆర్డినేటర్ వేము లపల్లి వెంకటరామయ్య తెలిపారు. తదుపరి కార్యాచరణ ఏమి టనేది త్వరలో నిర్ణయిస్తామన్నారు కార్యక్రమంలో నాదెండ్ల చంద్రశేఖర రావు ఏ శ్రీనివాస్ సిహెచ్ పోతురాజు రమేష్ రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల విధులు నిష్పక్షపాతంగా నిర్వహించాలి

ప్రజాశక్తి మంగళగిరి

రానున్న ఎన్నికల్లో రాజకీయ పార్టీలు, వ్యక్తుల పట్ల పక్షపాత వైఖరి లేకుండా ఎన్నికల విధులు నిర్వర్తించాలని రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ జి రాజకుమారి అన్నారు. శనివారం సాయంత్రం మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ కార్యాలయంలోని కౌన్సిల్ హాల్లో ఎన్నికల కోడ్ వెలువడిని నేపథ్యంలో పాటించవలసిన ఎన్నికల నియమావళి పై సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాజకుమారి మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని కోరారు. శాంతి భద్రతలను కాపాడేందుకు పోలీస్కు అధికారులు కు తగు ఆదేశాలు ఇచ్చారు. ఈ సమావేశంలో కార్పొరేషన్ కమిషనర్ వి నిర్మలా కుమార్, అసిస్టెంట్ కమిషనర్ బి శివారెడ్డి, డి.ఎస్.పి రవికాంత్, నియోజకవర్గ పరిధిలో ఉన్న ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

షెడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ప్రధానోపాధ్యాయులు రామకృష్ణారెడ్డి

## పాఠశాలలో భోజనశాల నిర్మాణానికి శంకుస్థాపన

**ప్రజాశక్తి-ఈపూరు**

మండల కేంద్రమైన ఈపూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు భోజనం చేసేందుకు భోజనశాల నిర్మాణానికి శనివారం శంకుస్థాపన చేసినట్లు ప్రధానోపాధ్యాయులు రామకృష్ణారెడ్డి తెలిపారు. విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేసేందుకు సరైన వసతి లేక పాఠశాల వరండాలోనే భోజనం చేస్తున్నారని దీంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని సమస్యను ఎంపిపి ఈదర రాధిక, ఎంపిడిఒ ఎవి రంగనాయకులు దృష్టికి తీసుకెళ్లడంతో భోజన శాల షెడ్డు నిర్మాణానికి ఐదు లక్షల మండల పరిషత్ నిధులు మంజూరు చేశారని ఆయన చెప్పారు. వేగంగా పనులు చేపట్టి భోజనశాలను అందుబాటులోకి తెస్తామన్నారు.

## సెయింట్ ఆన్స్ స్కూల్‌లో గ్రాడ్యుయేషన్ డే

**ప్రజాశక్తి-క్రోసూరు**

స్థానిక సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో శనివారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జడ్పిటిసి సభ్యులు షేక్ జమీల గఫూర్ మాట్లాడుతూ విద్యార్థులను కాలానుగుణంగా తీర్చిదిద్దారని, బాల్యంలో మనం నేర్చుకోలేని జ్ఞానాన్ని పిల్లలకు నేర్పించడం ఈ పాఠశాల యెక్క గొప్పతనమని అన్నారు. కార్యక్రమంలో యుకెజి విద్యార్థులకు పట్టాలు, ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఇందులో భాగంగా ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థులు సాధించిన విజయాలు తల్లిదండ్రులకు తెలియజేసిన ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ మేరీ రజిత , వారిని అభినందించారు. చిన్నారులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శన ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఇరిగేషన్ డిపార్టుమెంట్ ఎఇ షేక్ ఇబ్రహీం, ఇన్‌ఛార్జి విజయకుమార్ పాల్గొన్నారు.

ఫొటో-3

మల్లెల రాజేష్ ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధుల అభినంద సభ...

**ప్రజాశక్తి-చిలకలూరిపేట**

స్థానిక పట్టణంలో బ్యాంకు కాలనీలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవ ర్గ ఎన్నికల కార్యాలయంలో మల్లెల రాజేష్ నాయుడు ఆధ్వర్యంలో శని వారం ప్రజాప్రతినిధుల అభినందన సభ జరిగింది. ఈ సభలో రాజేష్ మార్కెట్ యార్డు చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన గొంటు శ్రీనివాస రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు, వైఎస్ఆర్ సీపీ మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బేరింగ్ మౌలాలితో పాటు పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, వివిధ హెూదాలలోని ప్రజాప్రతినిధులు నాయకులను సత్కరించి పార్టీకి వారు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్

# నేడు ఉమ్మడి బహిరంగ సభ.. కట్టుదిట్టమైన బందోబస్తు

### ప్రధాని మోదీ రాక సందర్భంగా వీవీఐపి కాన్వాయ్ ట్రయిల్ రన్

**ప్రజాశక్తి-చిలకలూరిపేట**

మండలంలోని బొప్పూడిలో టిడిపి, జనసేన, బిజెపి ఆధ్వర్యంలో ఆదివారం జరగనున్న ఉమ్మడి బహిరంగ సభ ప్రజాగళం జరగనున్న నేపథ్యంలో సుమారు 3,900 మంది పోలీసులతో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు పల్నాడు జిల్లా ఎస్పీ రవి శంకర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 6 గురు ఎస్పీ లు, 11 మంది అడిషనల్ ఎస్పీ లు, 27 మంది డిఎస్పీ లు, 82 మంది సిఐ లు, 256 మంది ఎస్.ఐ లు, , 800 మంది ఎఎస్ఐ/హెచ్ సి లు, 1218 మంది పిసిలు, 280 మంది ఉమెన్ పిసిలు, 639 మంది హోం గార్డులు, ఏ.అర్ ఫోర్స్ సుమారు 353 మంది, స్పెషల్ ఫోర్స్ సుమారు 149 మంది ఉన్నట్లు పేర్కొన్నారు. పోలీస్ అధికారులు,సిబ్బంది సమిష్టిగా విధులు నిర్వర్తించాలని ఆదేశించారు.

వీవీఐపిలు,వీఐపీలు సంచరించే హెలిప్యాడ్,సభా ప్రాంగణము,రహదారి వెంబడి బందోబస్తు విధులు కేటాయించిన సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ, ఎటువంటి అవాంఛనీయ సంఘటన తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసే ప్రముఖులకు, ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటూ,వారి వాహనాలకు కేటాయించిన పార్కింగ్ స్థలాల గురించి వారికి తెలియపరచాలన్నారు. అనంతరం హెలిప్యాడ్ నుండి సభా వేదిక వరకు కాన్వాయ్ ట్రైల్ రన్ నిర్వహించారు. ఆదివారం ఉదయం 9 గంటల నుండి వాహనాల దారి మళ్లింపు చేపట్టాలన్నారు.

**వాహనాల దారి మళ్ళింపు వివరాలు**

చెన్నై నుండి కోల్‌కతా ఎన్ హెచ్ -16 పై గుంటూరు విజయవాడ మీదుగా విశాఖపట్నం వైపు వెళ్ళు భారీ వాహనాలను ఒంగోలు -దిగమర్రు ఎన్. హెచ్. 214-ఎ పైకి దారి మళ్లించి ఒంగోలు, త్రోవగుంట, చీరాల, పెనుమూడి, రేపల్లె, గుడివాడ, పామర్రు, చల్లపల్లి, మచిలీపట్నం, విశాఖపట్నం మీదుగా కోల్‌కతాకు పంపాలని పేర్కొన్నారు.

చెన్నై నుండి ఒంగోలు మీదుగా నార్కెట్ పల్లి ఎన్ హెచ్-36 పై హైదరాబాదు వెళ్లే భారీ వాహనాలను ఒంగోలు, మేదరమెట్ల, అద్దంకి, పిడుగు రాళ్ళ, మిర్యాలగూడ మీదుగా హైదరాబాద్ కు దారి మళ్ళించినట్లు తెలిపారు.

కోల్‌కతా నుండి చెన్నై ఎన్ హెచ్ 16 పై చెన్నై వెళ్లే భారీ వాహనాలను విశాఖ పట్నం, హనుమాన్ జంక్షన్ మీదుగా దిగమర్రు -ఒంగోలు ఎన్ హెచ్ 214-ఎ పై మచిలీపట్నం, గుడివాడ, పామర్రు, చల్లపల్లి, రేపల్లె, చీరాల, త్రోవగుంట, ఒంగోలు మీదుగా చెన్నైకు మళ్లించాలని తెలిపారు. హైదరాబాద్ నుండి విజయవాడ ఎన్‌హెచ్-9 పై కోల్‌కతా వెళ్లే భారీ వాహనాలను ఇబ్రహీంపట్నం, మైలవరం, నూజివీడు, హనుమాన్ జంక్షన్, విశాఖపట్నం మీదుగా కోల్‌కతాకు మళ్ళించాలని, హైదరాబాద్ నుండి విజయవాడ ఎన్‌హెచ్-9 పై చెన్నై వెళ్లే భారీ వాహ నాలను నార్కెట్ పల్లి, నల్గొండ, మిర్యాల గూడ, దాచేపల్లి, పిడుగురాళ్ల, అద్దంకి, మేదరమెట్ల, ఒంగోలు మీదుగా చెన్నైకు మళ్ళించాలని తెలిపారు.

ఒంగోలు వైపు నుండి గుంటూరు, విజయవాడ వైపు ఎన్ హెచ్-16 పై వెళ్లే వాహనాలను త్రోవగుంట, చీరాల, బాపట్ల, పొన్నూరు మీదుగా గుంటూరుకు దారి మళ్ళించాలని, ఒంగోలు వైపు నుండి చిలకలూరిపేట వైపు వెళ్ళు వాహనాలను త్రోవగుంట, చీరాల, పర్చూరు మీదుగా దారి మళ్ళించా మన్నారు. ఒంగోలు వైపు నుండి గుంటూరు, విజయవాడ వైపు ఎన్ హెచ్-16 పై వెళ్ళు వాహనాలను ఒంగోలు, మేదరమెట్ల, అద్దంకి, సంతమాగులూరు, నరసరావుపేట బై పాస్ రోడ్, ఫిరంగిపురం, పేరేచర్ల మీదుగా గుంటూరు, విజయవాడ వెళ్లా లని గుంటూరు నుండి ఒంగోలు, చెన్నై వైపు వెళ్లే వాహనాలను బుడంపాడు అడ్డరోడ్డు నుండి పొన్నూరు, బాపట్ల, చీరాల, త్రోవగుంట మీదుగా దారి మళ్ళించాలని వివరించారు. అలాగే, గుంటూరు, పేరేచర్ల,ఫిరంగిపురం, నరసరావుపేట బై పాస్ రోడ్ మీదుగా సంతమాగులూరు,అద్దంకి,మేదరమెట్ల, ఒంగోలు మీదుగా కూడా చెన్నై వెళ్లవచ్చని తెలిపారు. 16వ నంబర్ జాతీయ రహదారిపై చిలకలూరిపేట నుండి మేదరమెట్ల హైవే వరకు ఎటువంటి వాహనాలను అనుమతించొద్దని కేవలం ప్రజాగళం సభ ప్రాంగణానికి వచ్చే వాహనాలను మాత్రమే అనుమతించినట్లు పేర్కొన్నారు. కనుక, ఈ విషయమై వాహనదారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# 'చేయూత' నాల్గో విడత పంపిణీ

**ప్రజాశక్తి-పిడుగురాళ్ల**

మహిళాభివృద్ధే లక్ష్యంగా, వారికి అండగా చేయూతగా వైసీపీ ప్రభుత్వం పరిపాలన సాగిస్తోందని గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని మార్కెట్ యార్డ్ లో వైయస్ఆర్ చేయూత నాలుగో విడత పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. 14,990 మంది లబ్ధిదారులకు 28 కోట్ల 11 లక్షల రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ మహిళా సాధికారతే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్ పనిచేస్తున్నారని అన్నారు. వాలంటరీ, సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజా పాలనను పథకాలను ఇంటి వద్దకే తీసు కొచ్చారని అన్నారు. గురజాల నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు చేశామని, కృష్ణ నీటిని అందించామని, అర్బన్ హెల్త్ సెంటర్లు ఏర్పాటు చేసి మెరుగైన సౌకర్యాలు అందించినట్లు చెప్పారు.

## ప్రచార వాహనాల ప్రారంభం

**ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్**

టిడిపి ప్రచార వాహనాలను టిడిపి జనసేన ఉమ్మడి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ ప్రారంభించారు. సత్తెనపల్లి టిడిపి కార్యాలయం వద్ద శనివారం వాహనాలను ప్రారంభించారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో ఎన్నికల ప్రచారం చేసేందుకు వాహనాలను ఏర్పాటు చేశారు. కన్నా లక్ష్మీనారాయణ జెండా ఊపి వాహనాలను ప్రారంభించారు.

## వినుకొండలో టిడిపి ప్రచారం

**ప్రజాశక్తి-వినుకొండ**

టిడిపి అధికారంలోకి వస్తే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తుందని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు తెలిపారు. పట్టణంలోని మూడవ వార్డు ఇందిరానగర్‌లో శనివారం ఇంటింటికి టిడిపి ప్రచార కార్యక్రమం ప్రారంభించారు. జీవి ఆంజనేయులు, ఆయన సతీమణి లీలావతి, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జున రావు, జనసేన నాయకులు నాగ శ్రీను, నిశంకర శ్రీనివాసరావులతో పాటు ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీవి ఆంజనేయులు మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక ప్రజా వ్యతిరేక వైసీపీ పాలనను తరిమికొట్టి అహంకారులకు తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. తాము అధికారంలోకి వస్తే, ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు అవినీతి అక్రమాలపై విచారణ చేపట్టి ఆయనను జైలుకు పంపడం ఖాయమని అన్నారు. కార్యక్రమంలో పఠాన్ అయుబు ఖాన్, షమీం ఖాన్, టిడిపి నాయకులు పి.వి సురేష్ బాబు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే

**ప్రజాశక్తి-మాచర్ల**

చంద్రవంకపై నిర్మించిన రెండు బ్రిడ్జిలను శనివారం ఉదయం ప్రభుత్వ విప్, ఎం.ఎల్.ఎ పిన్నెల్లి రామక్రిష్ణారెడ్డి ప్రారంభించారు. 29వ వార్డు పరిధిలో రూ 86 లక్షల వ్యయంతో నిర్మించిన హై లెవల్ బ్రిడ్జిని, రూ 2.25కోట్లతో నిర్మించిన లో లెవల్ కాజ్‌వే, అప్రోచ్ రహదారిని ప్రారంభించిన అనంతరం ప్రభుత్వ విప్,ఎం.ఎల్.ఎ పిన్నెల్లి రామక్రిష్ణారెడ్డి మాట్లాడుతూ అభివృద్ధికి కట్టుబడి పని చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాచర్ల చినఏసోబు, జడ్‌పిటిసి మల్లుస్వామి, కమీషనర్ డి వెంకటదాసు, మాజీ చైర్మన్లు తురకా కిషోర్, బోయ రఘురామిరెడ్డి, కౌన్సిలర్లు షేక్ సుభాని, షేక్ అబ్దుల్ జలీల్, కరిముల్లా, మారం వాసు పాల్గొన్నారు.

## 'అరాచక పాలన అంతానికి నాంది'

**ప్రజాశక్తి-పెదకూరపాడు**

రాష్ట్రంలో ఐదేళ్లుగా వైసిపి ప్రభుత్వం చేస్తున్న రాచక పాలనకు ఈసీ ప్రకటించిన ఎన్నికల నోటిఫికేషన్ నాంది కానుందని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి, పెదకూరపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అర్తిమళ్ళ రమేష్ అన్నారు. శనివారం ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ ప్రకటించడాన్ని స్వాగతిస్తూ పెదకూరపాడులో టిడిపి శ్రేణులు బాణాసంచా కాల్చి సంబరాలు చేశాయి. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ వైసిపి ఎన్నికల జిమ్మిక్కులకు ఇక తెరపడినట్లేనన్నారు. ఏకపక్షంగా వ్యవహరిస్తున్న పోలీసులపై ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేయనున్నట్లు చెప్పారు.

# నిస్పక్షపాతంగా ఎన్నికల కోడ్ అమలు

**-జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి**

మాట్లాడుతున్న కలెక్టర్

**ప్రజాశక్తి-గుంటూరు**

జిల్లాలో నిస్పక్షపాతంగా సార్వత్రిక ఎన్నికల ప్రవర్తన నియమావళిని అమలు జరిగేలా అధికారులు పకడ్బందిగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి ఆదేశించారు.శనివారం కలెక్టరేట్ వీసీ సమావేశమందిరం నుంచి జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి సార్వత్రిక ఎన్నికల ప్రవర్తన నియమావళిపై రిటర్నింగ్ అధికారులు, ఎన్ఫోర్స్మెంట్ ఏజెన్సీల నోడల్ అధికారులు, జిల్లా, రెవెన్యూ, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ షెడ్యూలు ప్రకటించినప్పటి నుండి ఓట్లు లెక్కింపు జరిగే జూన్ 4వ తేదిన ఫలితాలు ప్రకటించే వరకు ఎన్నికల ప్రవర్త నియమావళి అమల్లో ఉంటుందన్నారు. ప్రభుత్వ భవనాలు, కార్యాలయాల్లో ప్రధాన మంత్రి, సిఎం, మంత్రుల ఫొటోలు ఉండరాదని, ఫోటోలతో కూడిన ప్రభుత్వ ప్రకటనలు, అన్ని రకాల వాల్ రైటింగులు, పోస్టర్లు, కటౌట్లు, హోర్డింగులు, బ్యానర్లు, జెండాలు వంటివన్నీ తొలగించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. బహిరంగ ప్రదేశాలు, బస్‌స్టాండ్‌లు, రైల్వే స్టేషన్లు, రైల్వే, రోడ్డు వంతెనలు, ప్రభుత్వ బస్సులు, విద్యుత్ స్తంభాలు, మున్సిపల్ సమావేశ ప్రదేశాల్లోని అన్ని రకాల రాజకీయ పరమైన అడ్వర్టైజ్మెంట్లు, వాల్ రైటింగులు, పోస్టర్లు, కటౌట్లు వంటివన్నీటినీ వెంటనే తొలగించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఎంపిగానీ, ఎమ్మెల్యే నిధులు, ఇతర ప్రభుత్వ పథకాల నిధులతో నిర్వహించే వాటర్ ట్యాంకులు, అంబులెన్సులు వంటి వాటిపై ప్రజా ప్రతినిధుల ఫొటోలు తీసివేయాలన్నారు. మంత్రులు, ప్రజా ప్రతినిధులు, రాజకీయనాయకులతో కలసి అధికారిక సమావేశాలు నిర్వహించకూడదని, ఇక నుంచి విద్యుత్, నీటి బిల్లులు, తదితర రసీదులపై ప్రజా ప్రతినిధుల ఫొటోలు, సందేశాలు వంటివి లేకుండా ప్రజలకు అందించాలన్నారు. జీవిత భాగస్వామి రాజకీయ రంగంలో చురుకుగా ఉన్న అధికారులందరూ ప్రధాన కార్యదర్శి నిర్దిష్ట అనుమతితో మినహా, ఎన్నికలు పూర్తయ్యే వరకు సెలవుపై లేదా పర్యటనలో వారి ప్రధాన కార్యాలయాన్ని వదిలి వెళ్లకూడదన్నారు. బడ్జెట్ ఉన్నప్పటికీ నూతన ప్రాజెక్టులు, పథకాల మంజూరు, కన్సెజన్లు, గ్రాంట్లు, హామీలు, శంఖుస్థాపనలు పూర్తిగా నిషేధమని, వర్క్ ఆర్డర్ ఉన్న క్షేత్ర స్థాయిలో పనులు మొదలు కాని పనులు చేపట్టకూడదన్నారు. ఆరోగ్య సురక్ష క్యాంపులు రాజకీయ నాయకులు చిత్ర పటాలు లేకుండా యధావిధిగా కొనసాగించవచ్చున్నారు. అనంతరం గ్రూప్-1 స్క్రీనింగ్ పరీక్ష, పదవతరగతి పరీక్షలపై కలెక్టర్ పలు సూచనలు చేశారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి పెద్ది రోజా తదితరులు పాల్గొన్నారు.

## కెఎల్‌యులో రాష్ట్ర స్థాయి సైన్స్ ఆవిష్కరణ పోటీలు

**ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్**

రాష్ట్ర స్థాయి సైన్స్ ఆవిష్కరణల పోటీలను ఎపి సైన్స్ సిటీ, విభా, భారతీయ విజ్ఞాన మండలి, కెల్ యూనివర్శిటీల సంయుక్త అద్వర్యంలో, భారత శాస్త్ర సాంకేతిక శాఖ ప్రాయోజిత ఆవిష్కార్ 2023 శనివారం కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీ ప్రాంగణంలో ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి డిల్లీ విద్యాశాఖ జాతీయ కో ఆర్డినేటర్ ప్రొఫెసర్ గంటి ఎస్.మూర్తి ముఖ్య అతిథిగా, ఇస్రో శాస్త్రవేత్త డాక్టర్ టి.శ్రీనివాసరెడ్డి, ఎపి సైన్స్ సిటీ సిఇఒ డాక్టర్ కె.జయరామిరెడ్డి, కెఎల్ వర్శిటీ విసి డాక్టర్ జి.పార్ధసారధివర్మ గౌరవ అతిథులుగా ప్రసంగించారు. రాష్ట్ర వ్యాపితంగా పలు కళాశాలల నుండి విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎపి సైన్స్ సిటీ సిఇఒ డాక్టర్ కె.జయరామిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థు లు నూతన ఆవిష్కరణల పైన దృష్టి సారించాలని కోరారు. కెఎల్ వర్శిటీలో ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి సైన్స్ ఆవిష్కరణల పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన వారిని జాతీయ స్థాయి పోటీలకు పంపుతామని అన్నారు. డిల్లీ విద్యాశాఖ జాతీయ కో ఆర్డినేటర్ ప్రొఫెసర్ గంటి ఎస్.మూర్తి మాట్లాడుతూ భారతదేశంలో ఉన్న 144 కోట్ల మంది జనాభా కోసం నూతన ఆవిష్కరణలు అవసరమన్నారు. నూతన ఆవిష్కరణలు చేయాడానికి యువతకు ముఖ్యంగా ధైర్యం కావాలన్నారు. నేటి తరంలో భారతదేశానికి మరో ఆర్య భట్ట, మరో సుశ్రుతుడు అవసరమన్నారు. దేశంలో ప్రతీ ఏడాది 2.5 కోట్ల మంది నూతన పట్టభద్రులు ఆయా కళాశాలల నుండి బయటకు వస్తున్నారని వారందరికీ ఉద్యోగాలు కల్పన జరగాలంటే నూతన ఆవిష్కరణ లు తప్పనిసరిగా అవసరమన్నారు. అనంతరం ఎపి సైన్స్ సిటీ సిఇఒ డాక్టర్ కె.జయరామిరెడ్డిని, కెఎల్ వర్శిటీ విసి డాక్టర్ జి.పార్ధసారదివర్మ ను, గంటి ఎస్.మూర్తిలను ఘనంగా సత్కరించారు.

## కొత్తదనాన్ని ఆహ్వానించాలి

**- టుబాకో బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అద్దంకి శ్రీధర్‌బాబు**

**ప్రజాశక్తి-గుంటూరు**

డ్యాన్స్ చేస్తున్న విద్యార్థులు

స్థానిక జెకెసి కాలేజి రోడ్డులోని డాక్టర్ కెఎల్‌పి పబ్లిక్ స్కూల్ 39వ వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టుబాకో బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అద్దంకి శ్రీధర్, అద్దంకి మౌనిక, నాగార్జున ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, పాఠశాల వ్యవస్థాపకులు డాక్టర్ కె.బసవపున్నయ్య, సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్, ప్రిన్సిపాల్ వై.రధినీచౌదరి పాల్గొని వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా అద్దంకి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ విద్యార్థులు సంస్కృతి, సంప్రదాయాలను పాటిస్తూ, కొత్తదనాన్ని ఆహ్వానిస్తూ ఉన్నతంగా ఎదగాలని, గురువుల బోధనలను ఆచరిస్తూ ఎదగాలని సూచించారు. డాక్టర్ కృష్ణప్రసాద్ మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరంలో పాఠశాల సాధించిన విజయాల గురించి తెలియజేశారు. పలు అంశాల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో ఆకట్టుకున్నాయి.

## బ్రహ్మయ్య హంతకుల్ని అరెస్ట్ చేయాలి : మాజీ ఎమ్మెల్యే

**ప్రజాశక్తి-గుంటూరు** :సుదీర్ఘకాలం విప్లవం కోసం అంకితమై పనిచేసిన నాదెండ్ల బ్రహ్మయ్యను విప్లవం ముసుగులో హత్య చేసిన సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ చంద్రం ముఠాను తక్షణం అరెస్ట్ చేయాలని మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య డిమాండ్ చేశారు. శనివారం బ్రహ్మయ్య సంస్మరణ సభ దళిత, బహుజన, ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ భవన్‌లో నిర్వహించారు. న్యాయవాది శిఖా సురేష్ అధ్యక్షతన జరిగిన సభలో గుమ్మడి నరసయ్య మాట్లాడుతూ బ్రహ్మయ్యను తామే హత్య చేశామని హంతకులు ప్రకటన విడుదల చేసినా ఇంత వరకూ జగన్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించటం దారుణం అని, హత్య జరిగినా పోలీసుల్లో చలనం లేదన్నారు. పేదల కోసం పోరాడిన బ్రహ్మయ్య చిరంజీవిగా ఉంటారన్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్, విసికె పార్టీ నాయకులు కైలా జయసుధ, విరసం నాయకులు సిఎస్‌ఆర్ ప్రసాద్, చిలుకా చంద్రశేఖర్, వై.వెంకటేశ్వరరావు, సాధు మాల్యాద్రి, పి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వివిఐటిలో అలరించిన థియేటర్స్ డే వేడుకలు

**నటనతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసిన విద్యార్థులు**

**ప్రజాశక్తి తెనాలి**

ఇంటింటి రామాయణం నాటికలో సన్నివేశం

వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి కళాశాల నంబూరులో శనివారం నిర్వహించిన థియేటర్స్ డే వేడుకలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. సామాజిక శ్రేయస్సును కాంక్షిస్తూ వినోదం, విజ్ఞానం మేళవింపుతో వివిఐటి విద్యార్థులు ప్రదర్శించిన నాటికలు అలరించాయి. కార్యక్రమానికి వర్ధమాన నటుడు, రంగస్థల యువ దర్శకుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వ నందీపురస్కార గ్రహీత రౌతు వాసుదేవరావు న్యాయ నిర్ణేతగా వ్యవహరించారు. విజేతలకు వివిఐటి చైర్మన్ వాసి రెడ్డి విద్యాసాగర్ బహుమతులు అందజేసారు. సమాజంలో స్త్రీ ప్రాధాన్యత, కుటుంబంలో ఆమె పాత్ర వివరిస్తూ ఈ.సి.ఈ. విభాగం విద్యార్థులు ప్రదర్శించిన " కలియుగరామాయణం", సందేశాత్మకంగా నిలిచింది. కుటుంబంలో ప్రేమానురాగాలను మించి ఆస్థుల కోసం నేటితరం దిగజారుతున్న వైఖరికి అడ్డం పడుతూ ఐ.టి. విభాగం విద్యార్థులు ప్రదర్శించిన' ఆర్థికలు", నాటిక, అలాగే ప్రేమ గోప్పా, తల్లింద్రులు గొప్పా అంటూ ఈ.ఈ.ఈ. విభాగం విద్యార్థులు ప్రదర్శించిన " సంఘర్షణ " నాటిక, ఎస్. అండ్ హెచ్ విద్యార్థులు ప్రదర్శించిన " తప్పెవరిదీ " నాటిక, రాజకీయ పోకడలపై మెకానికల్ విద్యార్థులు ప్రదర్శించిన "కుర్చీపోటు" నాటిక, ఓటు హక్కు ప్రాముఖ్యతను తెలుపుతూ సి.ఎస్.ఈ. విద్యార్థులు ప్రదర్శించిన "ఈనాడు", తండ్రికొడుకుల మధ్య పరస్పర అవగాహన లోపం ఇతివృత్తంగా సివిల్ విద్యార్థులు ప్రదర్శించిన "నాన్నా క్షమించు", తప్పోపులను సమానంగా స్వీకరించాలి అంటూ సి.ఎస్.ఈ స్పెషలైజేషన్ విద్యార్థులు ప్రదర్శించిన"క్షమా" వంటి నాటికలు ప్రేక్షకులను ఆలోచింపజేశాయి. కార్యక్రములో ప్రిన్సిపాల్ డాక్టర్ వై. మల్లికార్జునరెడ్డి, అకడమిక్స్ డీన్ డాక్టర్ కె. గిరిబాబు, అడ్మిన్ డీన్ డాక్టర్ ఎన్. కుమారస్వామి, షేక్ రసూల్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## డాక్టర్ శారదకు అంతర్జాతీయ సేవ అవార్డు ప్రధానం

**ప్రజాశక్తి-తెనాలిరూరల్**

డాక్టర్ శారదకు అవార్డు ప్రదానం చేస్తున్న నన్నపనేని రాజకుమారి తదితరులు

కెనడా దేశానికి చెందిన ప్రముఖ సంఘసంస్కర్త షారోన్ పేరిట ఏర్పాటు చేసిన షారోన్ అంతర్జాతీయ సేవ అవార్డు 2024 వేడుకలు ఘనంగా జరిగాయి. తెనాలి రత్న ఫార్చ్యున్ కళ్యాణ మండపంలో శనివారం ఏర్పాటు చేసిన అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ మహిళ కమిషన్ చైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారి, తెనాలి మున్సిపల్ మాజి చైర్పర్సన్ సయ్యద్ ఖాలేద నసీం, జిల్లా ఉప వైద్యాధికారిణి ఇ అన్నపూర్ణ ముఖ్య అతిధులుగా పాల్గున్నారు. క్యాన్సర్ రహిత సమాజం కోసం డాక్టర్ శారదా సర్వీస్ సొసైటి స్థాపించి క్యాన్సర్ కారకాలు పై అవగాహన కల్పిస్తూ, కరోనా లాంటి కష్టకాలంలో ఉచితంగా వైద్య సేవలందించిన డాక్టర్ శారదకు షారోన్ అవార్డు ప్రధానం చేయడం సమంజసమని వక్తలు కొనియాడారు. పెన్ని మినిస్ట్రీస్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో జరిగిన వేడుకలో సిని దర్శకుడు దిలీప్ రాజా అధ్యక్షత వహించారు. వైద్యులుగా కంటే ఆమెలో ఉన్న మానవతావాదికి ఈ అవార్డు వచ్చిందన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. డాక్టర్ శారద ప్రారంభించిన "ధర్మ గోల్డెన్ అవర్" ప్రాజెక్టు ఎందరో క్యాన్సర్ రోగులకు ప్రాణరక్షణనిస్తుందని మహిళా నన్నపనేని రాజకుమారి అన్నారు. డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ ఇ అన్నపూర్ణ మాట్లాడుతూ డాక్టర్ శారద తెనాలి ప్రాంతంలో ఎనలేని కృషి చేశారని అన్నారు. తెనాలి మాజి చైర్పర్సన్ ఖాలేదా నసీం, డాక్టర్ ప్రేమ్ చంద్, డాక్టర్ రాకేష్, డాక్టర్ అయినంపూడి శరత్ బాబు, డాక్టర్ చలం, ఆర్టీసీ ఉద్యోగి ప్రేమ్ కుమార్ ప్రసంగించారు. అవార్డులకన్నా రోగుల మనసుల్లో చోటు సంపాదించుకోవడం పద్మశ్రీ అవార్డు పొందిన ఆనందం కంటే గొప్పదని డాక్టర్ శారదా అన్నారు. కరోనాలో ఆమె ద్వారా వైద్యం పొందిన వందమంది రోగులు ఆమెను ఆప్యాయంగా సత్కరించారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు డిఏ విడుదలపై హర్షం

**ప్రజాశక్తి-ఎఎన్‌యు**

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పెండింగ్ లో ఉన్న రెండు డి.ఏ (డేర్ నెస్ అలవెన్స్) లను విడుదల చేయటం పట్ల ఆంధ్రప్రదేశ్ యూనివర్సిటీస్ నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు వై. వెంకటప్ప రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఉద్యోగుల పట్ల సానుకూలత చూపుతూ ఉద్యోగ సంక్షేమాన్ని కోరుతున్న ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియజేశారు. జీవోల విడుదల పట్ల ఉద్యోగులంతా సంతోషం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు.

## యోగామృతం ఫుడ్ ప్రొడక్ట్ ఆవిష్కరణ

**ప్రజాశక్తి - మంగళగిరి**

మంగళగిరి శ్రీ లక్ష్మీనారాయణస్వామి వారి దేవస్థానం ఆవరణలో శ్రీ రాధాకృష్ణా యోగసేవా కేంద్రం ఆధ్వర్యంలో శనివారం యోగామృతం ఫుడ్ ప్రోడక్ట్‌ను యోగ సేవా కేంద్రం వ్యవస్థాపకులు పడమట రాధాకృష్ణ యోగి గురూజీ మార్కెట్లోకి విడుదల చేశారు. పట్టణ వికాస తరంగణి అధ్యక్షులు డోగిపర్తి శ్రీహరిరావు యోగామృతం తొలి కొనుగోలు చేసి అమ్మకాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ యోగి గురూజీ మాట్లాడుతూ పది రకాల చిరుధాన్యాల మిశ్రమంతో ఫుడ్ ప్రోడక్ట్ తయారు చేశామన్నారు. జావ, సంకటి తయారు చేసుకుని వాడవచ్చన్నారు. కార్యక్రమంలో శ్రీ లక్ష్మీనరసింహ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ మేకల మోహనరావు, బీజేపీ నాయకులు బుద్ధంటి రవి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు టిడిపి, జనసేన నాయకుల పరామర్శ

**ప్రజాశక్తి-తెనాలి** : ఆర్టీసి బస్సును ఆటో ఢీకొన్న ఘటనలో చికిత్స పొందుతున్న బాధితులను శనివారం జనసేన, టిడిపి నాయకులు పరామర్శించారు. కొల్లిపర మండలం మున్నంగి గ్రామానికి చెందిన పది మంది ప్రయాణిస్తున్న ఆటో శుక్రవారం ఆటోనగర్ వద్ద ఆర్టీసి బస్సును ఢీకొన్న సంగతి తెలిసింది. ప్రమాదంలో గాయపడిన వారు తెనాలి జిల్లా వైద్యశాల్లో చికిత్స పొందుతున్న నేపథ్యంలో టిడిపి, జనసేన ఉమ్మడి అభ్యర్థి నాదెండ్ల మనోహర్ సతీమణి మనోహరం, మాజీ జెడ్పీటిసి సభ్యురాలు ఎ.జయలక్ష్మి ఆసుపత్రికి వెళ్ళి వారిని పరామర్శించారు. వారికి అందుతున్న వైద్యసేవలను తెలుసుకున్నారు. వారి వెంట ఇరుపార్టీల నాయకులున్నారు.

## చేబ్రోలులో విద్యుత్ అధికారుల తనిఖీ

**ప్రజాశక్తి - చేబ్రోలు** : మండలంలో విద్యుత్ విజిలెన్స్ బృందం తనిఖీలు జరిపారు.138 మందికి రూ 6.71 లక్షల అపరాధ రుసుము విధించినట్లు విద్యుత్ అధికారులు శనివారం తెలియజేశారు. చేబ్రోలు మండల పరిధిలో విద్యుత్ విజిలెన్స్ అధికారులు 62 బృంధాలు విడిపోయి తనిఖీలు నిర్వహిం చడం జరిగిందని డిప్యూటీ ఈ ఈ ఆపరేషన్ రూరల్ -2 తెనాలి ఎం వై వెంకటేశ్వరరావు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల్లో 5,289 సర్వీసులను తనిఖీలు చేసినట్లు తెలిపారు.138 మందికి వినియోగదారులు సంబంధించిన సర్వీసులు అదనపు లోడ్ వాడుతున్నారని గుర్తించడం జరిగిందని, వీరికి రూ.6లక్షల 71 వేల అపరాధ రుసుము విధించామన్నారు. విద్యుత్ చౌర్యం సామాజిక నేరం అని, విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్న వారిపై 8331021847, 8331024029 నంబర్లకు ఫోన్ చేసి, లేదా వాట్సాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. గుంటూరు విద్యుత్ విజిలెన్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (డి పి ఈ ) కె వి ఎల్ ఎన్ మూర్తి, తెనాలి డివిజన్ ఆపరేషన్ ఈ ఈ వి.వి చిరంజీవి ఆధ్వర్యంలో ఈ విద్యుత్ విజిలెన్స్ తనిఖీలను నిర్వహించడం జరిగిందని తెలిపారు.

## డోకిపర్రులో పౌష్టికాహార పక్షోత్సవాలు

**ప్రజాశక్తి - మేడికొండూరు**

మండలంలోని డోకిపర్రు ఓసి - బిసి అంగన్వాడీ కేంద్రంలో శనివారం పౌష్టికాహార పక్షోత్సవాలు ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సూపర్వైజర్ కె సీతారావమ్మ హాజరై మాట్లాడుతూ గర్భిణులకు, చిన్నారి బాలలకు పౌష్టికాహారము ఎంతో ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. గర్భిణులకు, బాలింతలకు, కిషోర్ బాలలకు పౌష్టికాహారాన్ని అందివ్వడం జరుగుతుందన్నారు. పోషక విలువలు కలిగిన ఆహారాలను ప్రతి తల్లి తన బిడ్డలకు అందించడమే లక్ష్యంగా అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీయుపి స్కూలు ప్రధానోపాధ్యాయురాలు మాధవి, ఎం ఎస్ కే షేక్ షర్మిల, పలువురు అంగన్‌వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ మొదటి సెమిస్టర్ ఫలితాలు విడుదల

**ప్రజాశక్తి - ఎఎన్‌యు**

డిగ్రీ ఫలితాలు విడుదల చేస్తున్న విసి తదితరులు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం డిగ్రీ కోర్సులకు నిర్వహించిన మొదటి సెమిస్టర్ పరీక్షల ఫలితాలను శనివారం ఉప కులపతి ఆచార్య పి రాజశేఖర్ విడుదల చేశారు. ఫలితాలను విశ్వ విద్యాలయ వెబ్ సైట్ నుండి పొందవచ్చని తెలియజేశారు. ఈ సందర్భంగా అదనపు పరీక్షల నియంత్రణ అధికారి రెడ్డి ప్రకాష్ రావు మాట్లాడుతూ బి ఏ, బీకాం, బీఎస్సీ, బిసిఏ, బి బి ఏ, బిఏఓఎల్ కోర్సుల విద్యార్థులు ఈ ఫలితాలను పొందవచ్చన్నారు. మొత్తం 9679 మంది పరీక్షలు రాయగా 6494 మంది ఉత్తీర్ణత సాధించాలని తెలిపారు. ఫలితాలకు సంబంధించిన సందేహాలు ఉంటే రీవాల్యుయేషన్‌కు ఈనెల 30వ తేదీలోగా ఒక్కో పేపర్ కు రూ. 1240లను చెల్లించి దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. విద్యార్థులు సమర్పించిన దరఖాస్తులను ఆయా కళాశాలల యాజమాన్యం ఏప్రిల్ 2వ తేదీలోగా యూనివర్సిటీ డిగ్రీ పరీక్షల కోఆర్డినేటర్ కు అందేలా పంపాలని సూచించారు. ఫలితాల విడుదల సందర్భంగా రెక్టార్ ఆచార్య పి. వరప్రసాద మూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బి. కరుణ, యుజి పరీక్షల కోఆర్డినేటర్ ఆచార్య సంధ్య పాల్గొన్నారు.

## పురుగు మందుల దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు

**'ముంచుతున్న నకిలీ' ప్రజాశక్తి కథనానికి స్పందన**

నిల్వలను పరిశీలిస్తున్న ఎడిఎ పి.మస్తానమ్మ

రికార్డులు, సూక్ష్మ పోషకాలను పరిశీలీస్తున్న ఏఓ

**ప్రజాశక్తి-పల్నాడు జిల్లా** :ముంచుతున్న నకిలీ పేరిట శనివారం ప్రజాశక్తిలో ప్రచురితమైన వార్తకు వ్యవసాయ శాఖ అధికారులు స్పందించారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారుల ఆదేశాల మేరకు రంగంలోకి దిగిన ఏ.డి.ఏ పి.మస్తానమ్మ, వ్యవసాయ శాఖ అధికారులు ఎరువులు, పురుగు మందుల దుకాణాలలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. దుకాణాలతో పాటు గోదాములలో ఉన్న నిల్వలను రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏ.డి.ఏ పి.మస్తానమ్మ, వ్యవసాయ శాఖ అధికారి నరేంద్రబాబు మాట్లాడుతూ రైతులు గుర్తింపు పొందిన డీలర్ వద్ద మాత్రమే ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు కొనుగోలు చేయాలని, తప్పనిసరిగా రసీదు పొందాలన్నారు. రసీదులు పంట కాలం ముగిసే వరకు భద్రపరచాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాలలో అనుమతి లేని దుకాణాలు నిర్వహిం చినా, డీలర్లు గ్రామీణ ప్రాంతాలలో నిల్వ ఉంచి తెలిసిన వారి చేత విక్రయాలు జరిపినా దుకాణంలో నిల్వలకు రికార్డులలో నిల్వలకు వ్యత్యాసం ఉన్నా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయా దుకాణాలలో బయో ఉత్పత్తులు పరిశీలించి ఆయా కంపెనీల అమ్మకపు అనుమతి పత్రాలను ఫామ్ జి-2, జి-3 పత్రాలను పరిశీలించారు. ప్రభుత్వ అనుమతి లేని బయో ఉత్పత్తులు రైతులకు అమ్మినట్లు గుర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డీలర్లను హెచ్చరించారు. గ్రామాలలో వాహనాలలో తీసుకువచ్చి అమ్మకాలు జరిపితే సమాచారం ఇవ్వాలని అమ్మకాలు జరిపిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

## 22న జెకెసిలో మూకాభినయంతో సామెతల పోటీలు

**ప్రజాశక్తి-గుంటూరు** : జెకెసి కాలేజిలో ఈనెల 22న మధ్యాహ్నం 1 గంటల నుండి మూకాభినయం ద్వారా ఇచ్చిన సామెతలను కనుగొనటంపై పోటీలు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. 12 గంటల నుండి రిజిస్ట్రేషన్ ప్రారంభం అవుతుందని చెప్పారు. డిగ్రీ, ఇంజినీరింగ్ చదివే విద్యార్థులు ఎవరైనా పాల్గొనవచ్చన్నారు. ఒక్కొక్క కళాశాల నుండి రెండు టీములకు మాత్రమే అవకాశం ఉంటుందన్నారు. పాల్గొనే విద్యార్థులు వారి ఐడి కార్డు, ప్రిన్సిపాల్ నుండి ధృవపత్రాలు తీసుకొని రావాలన్నారు. ఎస్ఎంఎస్ ద్వారా వారి పేర్లు నమోదు చేసుకోవచ్చన్నారు. గెలుపొందిన టీములకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు, ఒక ప్రత్యేక బహుమతి ఉంటాయన్నారు. ఇతర వివరాలకు 9985444686, 9966893484 నంబర్లలో సంప్రదించాలని ఆంగ్ల శాఖ అధ్యక్షులు పి.గోపీచంద్ తెలిపారు.

## చట్టాలపై సరైన అవగాహన ఉండాలి

**విజ్ఞాన్ వర్సిటీ సదస్సులో తెలంగాణా హైకోర్టు న్యాయవాది అసద్ హుస్సేన్**

**ప్రజాశక్తి-గుంటూరు**

మాట్లాడుతున్న అసద్ హుస్సేన్

విద్యార్థులు కార్పొరేట్ లా ప్రాక్టీస్ చేయాలంటే కాంట్రాక్టుల చట్టంపై సరైన అవగాహన ఉండాలని తెలంగాణ హైకోర్టు అడ్వకేట్ అసద్ హుస్సేన్ అన్నారు. వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీలో లా డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో 'కార్పొరేట్ లీగల్ ప్రాక్టీస్ అండ్ జనరల్ లిటిగేషన్ ' అనే అంశంపై ప్రత్యేక అతిథి ఉపన్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అసద్ హుస్సేన్ మాట్లాడుతూ న్యాయవాద వృత్తిలోకి ప్రవేశించిన తర్వాత విద్యార్థులు ఎదుర్కోవాల్సిన సవాళ్ల గురించి తెలియజేశారు. ప్రజల కోసం న్యాయపోరాటం చేయాలనుకుంటే ముందుగా చట్టంలోని మౌలికాంశాలను అర్థం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. సివిల్ ప్రొసీజర్ కోడ్, క్రిమినల్ ప్రొసీజర్, కార్పొరేట్ చట్టాల పరస్పర సంబంధం గురించి వివరించి న్యాయ అభ్యాసానికి పునాదిగా ఉద్బోధించారు.కంపెనీల ప్రాథమిక నిర్మాణం, చట్టపరమైన బాధ్యతలతో పాటు వాటి పని గురించి ఆయన వివరించారు. కంపెనీ బోర్డు తీర్మానాలు, ఫోర్జరీ కేసులు, నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్‌లు మొదలైన కేసుల్లో వివాదాలు ఎలా తలెత్తుతాయి, చట్టపరమైన విధానాలు ఎలా ప్రారంభమవుతాయి అనేదానికి విద్యార్థులకు ఆచరణాత్మక ఉదాహరణలను అందించారు. కంపెనీ ఇన్‌కార్పొరేషన్, అణచివేత, దుర్వినియోగం, షేర్‌హోల్డింగ్ వంటి వివాదాల గురించి కూడా తెలియజేశారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లా సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# అగ్నిప్రమాద బాధిత పసుపు రైతులకు న్యాయం చేయాలి

**జిల్లా కలెక్టర్‌కు ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, రైతులు వినతి**

**ప్రజాశక్తి-గుంటూరు**

కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న ఎమ్మెల్సీ లక్ష్మణరావు, తదితరులు

దుగ్గిరాలలోని శుభమ్ మహేశ్వరి కోల్డ్‌స్టోరేజి అగ్నిప్రమాదంలో నష్టపోయిన పసుపు రైతులకు న్యాయం చేయాలని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, రైతులు జిల్లా కలెక్టర్ యం.వేణుగోపాల్‌రెడ్డిని కోరారు. ఈ మేరకు శనివారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. రైతులు భవిష్యతో ధర వస్తుందని, కోల్డ్ స్టోరేజిలో పంటను దాచుకున్నారని, ప్రతి ఏటా రూ.12 లక్షల నుండి రూ.20 లక్షల వరకూ ఇన్సూరెన్స్ పేరుతో రైతుల నుండి యజమాని వసూలు చేశాడన్నారు. కానీ యజమాని పూర్తి స్థాయిలో ఇన్సూరెన్స్ చేయకపోవటం వల్ల రైతులకు ఇప్పుడు పూర్తిస్థాయిలో బీమా దక్కే పరిస్థితి కనిపించట్లేదన్నారు. అదేమని రైతులు యజమానికి అడిగితే ఇన్సూరెన్స్ చేయటానికి రూ.4 లక్షలు లేవు అని, రైతులు పసుపు అమ్ముకుంటారని ఇన్సూరెన్స్ చేయలేదని నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నాడన్నారు. కనీసం రూ.8 లక్షలు ఇన్సూరెన్స్ చేసి ఉంటే ఇప్పుడు రూ.150 కోట్లు వచ్చి ఉండేదని, కానీ యజమాని కేవలం రూ.40 కోట్లకే ఇన్సూరెన్స్ చేశాడన్నారు. రైతులకు సుమారు రూ.120 కోట్లు నష్టం వాటిల్లిందని, ఆ మొత్తాన్ని సదరు కోల్డ్ స్టోరేజి యజమాని ద్వారానే ఇప్పించాలని, యజమానిపై సివిల్, క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రస్తుత రైటు ప్రకారం రైతులకు నష్టపరిహారం చెల్లించాలని, అగ్నిప్ర మాదంపై పూర్తి విచారణ చేయించాలన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో పసుపు రైతుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ములకా శివసాంబిరెడ్డి, అగ్నిప్రమాద బాధిత రైతుల కమిటీ కన్వీనర్ వేములపల్లి వెంకట్రామయ్య, లంకిరెడ్డి భాస్కర్‌రెడ్డి, నాదెళ్ల చంద్రశేఖర్, ప్రదీప్‌రెడ్డి, కల్లం శ్రీనివాసరెడ్డి తదితరులు ఉన్నారు.

# పొలిటికల్ బ్యానర్లు, పోస్టర్లు తొలగించాలి : కమిషనర్

మాట్లాడుతున్న కమిషనర్ కీర్తి చేకూరి

**ప్రజాశక్తి-గుంటూరు** :సార్వత్రిక ఎన్నికల కోడ్ శనివారం నుండే అమలులో ఉంటుందని, నగరంలో రాజకీయ పోస్టర్లు, బ్యానర్లు, ఫ్లెక్సీలు, హోర్డింగ్‌లు తక్షణం తొలగించాలని నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ రిటర్నింగ్ ఆఫీసర్ కీర్తి చేకూరి పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. శనివారం జిఎంసి కౌన్సిల్ సమావేశ మందిరంలో సెక్టార్ అధికారులు, ఎంసిసి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 24 గంటల్లో నగరంలోని ప్రభుత్వ ఆస్తులపై ఉన్న రకాల వాల్ రైటింగులు, పోస్టర్లు, కటౌట్లు, హోర్డింగులు, బ్యానర్లు, జెండాలు తొలగించాలన్నారు. బహిరంగ ప్రదేశాలు, బస్‌స్టాండ్లు, రైల్వేస్టేషన్లు, రైల్వే, రోడ్డు వంతెనలు, ప్రభుత్వ బస్సులు, విద్యుత్ స్తంభాలు, మున్సిపల్ సమావేశ ప్రదేశాల్లోని అన్ని రకాల రాజకీయపరమైన అడ్వర్టైజ్‌మెంట్లు, వాల్ రైటింగులు, పోస్టర్లు, కటౌట్లు అన్నింటినీ వెంటనే తొలగించాలని ఆదేశించారు. రాజకీయ నాయకుల విగ్రహాలకు తెల్లటి క్లాత్‌తో ముసుగులు తొడగాలన్నారు. వార్డు సచివాలయాల్లో, జిఎంసి ప్రధాన కార్యాలమంలో ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీలకు సంబంధించిన ఫోటోలను తొలగించాలన్నారు. వాటర్ టాంకర్లు, పారిశుధ్య వాహనాలు, జిఎంసి వాహనాలపై కూడా రాజకీయ గుర్తులతో కూడిన స్టిక్కర్లు ఉంటే తొలగించాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ఏ రాజకీయ పార్టీకైనా అనుకూలంగా వ్యవహరిస్తే క్రమశిక్షణా చర్యలుంటాయన్నారు. సమావేశంలో ఏఆర్ఓలు సిహెచ్.శ్రీనివాస్, ప్రదీప్ కుమార్, వెంకట లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## వీక్షణం

# అభ్యర్థులకు పెరగనున్న ఎన్నికల వ్యయం

రాష్ట్రంలో ఎన్నికలు మొదటి దశలో ఉంటాయని ఊహించిన నేతల అంచనాలు తలకిందులయ్యాయి. ఐదేళ్లకు ఒక సారి జరిగే సార్వత్రిక ఎన్నికలల్లో రాష్ట్రంలో మొదటి దశలో ఎన్నికలు జరగడం, ఫలితాల కోసం దాదాపు 40 రోజులు వేచి ఉండటం దాదాపు 20 ఏళ్లుగా కొనసాగుతోంది. 2019లో మార్చి 10న ఎన్నికల షెడ్యూలు విడుదల కాగా ఏప్రిల్ 11న ఉమ్మడి గుంటూరు జిల్లాలో పోలింగ్ జరిగింది. ఫలితాలు మే 23న విడుదల అయ్యాయి. 2014లో ఏప్రిల్ 16న జరిగాయి. ఇలా ప్రతిసారి తమకు మొదటి దశలో ఎన్నికలు జరుగుతాయని భావించిన అభ్యర్థులకు ఈసారి అనూహ్యంగా నాల్గో విడత మే 13న జరపాలని ఎన్నికల కమిషన్ తీసుకున్న నిర్ణయం ఆశనిపాతంగా మారింది. దాదాపు 20 రోజుల పాటు అదనంగా ప్రచారం చేసుకునే అవకాశం దొరికినా ఇందువల్ల ఖర్చు భారీగా పెరగుతుందనే భయం టిడిపి, వైసిపి అభ్యర్థులను వెంటాడుతోంది. ఇప్పటికే వైసిపి సమన్వయకర్తలుగా ఉన్న అభ్యర్థులు తమ ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ప్రచార రథాలను సిద్ధం చేశారు. కార్యకర్తలుకు సొంతంగా ద్విచక్ర వాహనాలను,ఆటోలను అందించి ప్రచారంపై దృష్టి సారించారు. ఎన్నికల్లో గెలుపు కోసం ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థులు ఓటర్లను, పలువురు ప్రముఖులను ఆకట్టుకునేందుకు ముందస్తుగా తాయిలాలు అందించే ప్రక్రియను పూర్తి చేశారు. ఈ విషయంలో టిడిపి కన్నా వైసిపి అభ్యర్థులు చాలామంది ముందంజలో ఉన్నారు. ప్రధానంగా ఓటర్లకు ఇంటికో ఎలక్ట్రానిక్ వస్తువు, వస్త్రాలు పంపిణీ చేశారు. ద్వితీయ శ్రేణినాయకులను, ముఖ్య కార్యకర్తలను, వాలంటీర్లకు కూడా ఖరీదైన మొబైల్ ఫోన్లు, ఇతర వస్తువులను అందించారు. ఎన్నికల షెడ్యూలు వెలుడక ముందే పంపిణీని పూర్తి చేశారు. అలాగే మొదటి దశలో ప్రతి నియోజకవర్గంలో ఆత్మీయ సమావేశాలు నిర్వహిస్తున్నారు. టిడిపి కూడా ఇదే కోవలో పయనిస్తుంది. టిడిపి అభ్యర్థులు కూడా మొదటి దశలో వివిధ తరగతుల ప్రజలతో ఆత్మీయ సమావేశాలు నిర్వహిస్తున్నారు. ముఖ్య నాయకులతోఅంతర్గత భేటిలు ఏర్పాటు చేస్తున్నారు. సోషల్‌మీడియా వేదికగా అభ్యర్థులు పరిచయం చేపట్టారు. ఇప్పటికే వైసిపి తరుపున సిఎంజగన్ ఇటీవల మేదరమెట్ల వద్ద భారీగా జనసమీకరణతో సిద్ధం సభ నిర్వహించగా ఉమ్మడి జిల్లా నుంచి భారీగా ప్రజలను తరలించారు. అభ్యర్థులు ఈసభకు భారీగానే ఖర్చు చేశారు. అలాగే గురజాలలో చంద్రబాబు రా కదలి రా సభ నిర్వహించారు. టిడిపి నాయకులుకూడా భారీగా జనసమీకరణ చేశారు. అలాగే ఆదివారం చిలకలూరిపేట వద్ద టిడిపి, జనసేన, బిజెపి సంయుక్తంగా నిర్వహించనున్న ప్రజాగళం సభకు కూడా జనసమీకరణకు టిడిపి నాయకులకే ఆ పార్టీ నాయకత్వం లక్ష్యాలను నిర్ధేశించింది.బస్సులను ఏర్పాటు చేసి ప్రజలను తరలించనున్నారు. ఎన్నికల షెడ్యూలు వెలువడటంతో అన్నిపార్టీల అభ్యర్థులు తమ ప్రచారాన్ని ఉధృతం చేయనున్నారు. భారీ సభల కన్నా ఇక మీదట రోడ్ షోలకు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రధానపార్టీల నాయకులు యోచిస్తున్నారు. కార్నర్ సభలకు నాయకులు సమాయత్తం అవుతున్నారు. మొత్తంగా ముందుగా ఊహించని తేదీ కన్నా దాదాపు 20 రోజులు ఆలస్యంగా పోలింగ్ తేదిని నిర్ణయించడం వల్ల అభ్యర్థులకు ఖర్చు అంచనాలకు మించి పెరగబోతుందని అభ్యర్థులు అంతర్గత సంభాషణల్లో అంగీకరిస్తున్నారు.

**(ఎ.వి.డి.శర్మ)**

## ల్యాబ్ పరీక్షలు క్రమంగా పెంచాలి

**- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి విజయలక్ష్మి**

**ప్రజాశక్తి-గుంటూరు**

ల్యాబ్ టెక్నీషియన్లు క్రమంగా ల్యాబ్ పరీక్షలను పెంచాలని, అవసరమైన అన్ని రకాల పరీక్షలు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అదికారి డాక్టర్ కె.విజయలక్ష్మి అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.విజయలక్ష్మి అధ్యక్షతన శనివారం డిఎంఅండ్‌హెచ్‌ఒ కార్యాలయ సమావేశ మందిరంలో అసిస్టెంట్ మలేరియా అధికారులు, మలేరియా సబ్‌యూనిట్ అధికారులు, ల్యాబ్ టెక్నీషియన్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎంఅండ్‌హెచ్‌ఒ మాట్లాడుతూ మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్లు, అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్లు కీటక జనిత వ్యాధుల నివారణ విషయంలో అప్రమత్తంగా ఉండి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. దోమల నివారణ చర్యలు క్రమం తప్పకుండా చేపట్టాలని, డెంగీ కేసులు గణనీయంగా తగ్గించాలన్నారు. సమావేశంలో జిల్లా మలేరియా అధికారి సుబ్బరాయనన్, ప్రభాకర్‌రెడ్డి, పున్నారెడ్డి, ఘంటసాల శ్రీనివాసరావు, ఉమాకాంత్, ప్రశాంత్, నరేంద్ర పాల్గొన్నారు.